# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*


*******************************************************************************************

వినాయక చవితి శుభాకాంక్షలు



శుక్లాంబరధరం
విష్ణుం
శశివర్ణం
చతుర్భుజం

ప్రసన్నవదనం
ధ్యాయేత్
సర్వవిఘ్నోప
శాంతయే.

*******************************************************************************************

ఆనందభైరవి వినోదరాత్రము: (పేజీ 28) ; తె.క.స. ఎన్నికల వివరములు (16వ పేజీ చూడండి)

*******************************************************************************************


TFAS
Dr. R. K. JONNADA
77 Hillcrest Avenue
MORRISTOWN, NJ 07960



Bulk Rate
US Postage
PAID
Permit#55
Somerset,NJ


TO:

Address Correction Reques

SEPTEMBER 1985

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి 2: సెప్టెంబరు 1985 సంచిక 9

## The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

Secretary
Mr. Ram A. Manchi
(718)237-1956

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

Literary
Dr. K.V. Rao
(718) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08876
(201) 463-0876


....


WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.

అట్టమీద: ఆంధ్రజ్యోతి కవితాస్రవంతిలో


## మామాట:

తెలుగు కళాసమితి స్థాపితమయి అప్పుడే రెండు సంవత్సరములు కావస్తున్నది. మనం ఎన్నో క్రొత్త క్రొత్త సాహితీ, సాంస్కృతిక కార్యక్రమముల నేర్పాటు చేశాం, నృత్య, సంగీత, శిల్ప కళాకారులను సన్మానించాం. కవులను ఆదరించాం. యువజనులను ప్రోత్సహించాం. అమెరికాలో యితరుల మధ్య, మన చిన్నారుల మధ్య తెలుగు సంస్కృతిని చూపించడానికి ప్రయత్నములు చేస్తున్నాం. ఇంకా చేయవలసింది, సాధించగలిగింది ఎంతో వుంది. మన కిక్కడ కావలసింది సంస్కృతి గాని తెలుగునాటి రాజకీయములు మనలనుద్ధరించవు. మీరందరూ, మీ మీ స్నేహితులను, పరిచయస్థులను ప్రోత్సహించి, సభ్యులుగా చేర్పించి తెలుగు జ్యోతిని ఇప్పించండి. ఎంత ఎక్కువ మంది సభ్యులవుతే మన పత్రిక అంత అభివృద్ధి చెందుతుంది. దీన్ని గురించి యావత్ అమెరికాలో ఇప్పుడిప్పుడే తెలుస్తున్నది. రానురాను మీ యందరి సహకారముతో ఈ పత్రిక అభివృద్ధి చెందుతుందనడంలో సందేహము లేదు.

సకాలంలో అమెరికా యిల్లాలి ముచ్చట్లు అందనందువల్ల ప్రచురణ కాలేదు. జ్యోతిలో ప్రచురించే వాటిపై మీ అభిప్రాయములను యథేచ్ఛగా పంపండి. అవే మాకు వెన్నెముక. జీవమూనూ. ఈ రెండు సంవత్సరములుగా ఈ పత్రిక కూర్పులో డా. కే. వి. రావు గారు, డా. కే. వి. ఆర్. చారి గారూ, డా. ప్రసాద్ గారు, శ్రీమతి ప్రభ రఘునాథ్, కుమారి ఉష రఘునాథ్ సహకరిస్తున్నారు. వారికి నా కృతజ్ఞతలు. మీ యందరి చేయూత సహాయం కూడా కావాలి.

సెలవా మరి.

కిడాంబి రఘునాథ్
సెప్టెంబరు 1985

విషయసూచిక - TABLE OF CONTENTS


1. మామాట .................... 2
2. వినాయక చవితి పండుగ విశిష్టత .................... 3
3. వార్తలు - ANNOUNCEMENTS .................... 5
4. REVIEW - RAJITA BHAVARAJU .................... 6
5. PROBLEM OF THE MONTH - .................... 6
6. 20 QUESTIONS .... K.V.RAO .................... 7
7. అమెరికా అనుభూతి .... యస్వీ రామారావ్ .................... 9
8. ANSWERS TO AUG. 85 BRAIN TEASERS .. SUBBARAO .................... 10
9. BRAINTEASERS - 2 .. SUBBA RAO .................... 11
10. శ్రీ వినాయకుడా ... పాయల సత్యనారాయణ .................... 11
11. ఎవరు మేకపిల్ల .... పి. నాగలక్ష్మి .................... 12
12. అమెరికాలో తెలుగుబడి .. భవరాజు మూర్తి .................... 13
13. అమ్మా! దీవాలీ - ఈశ్వర వేణుగోపాల్ .................... 13
14. బుట్ట బొమ్మలు - భట్టిప్రోలు కృష్ణమూర్తి .................... 14,15
15. ELECTION ANNOUNCEMENT .................... 16
16. MATRIMONIAL .................... 16
17. వినాయకుని విశ్వరూపం .... జి. సుధ .................... 17
18. ఉండ్రాళ్ళు ...... ఎస్. ప్రేమ కుమారి .................... 17
19. వేధాన విద్య .... వేదవోలు రామ్మోహన్ .................... 18,19
20. ఉత్తరాలు .................... 19
21. LIFE INSURANCE ... VENKIAH DAMA .................... 20
22. 'OM' - Pt. VENKAT N. KANUMALLA .................... 21
23. సమ్మతి - . వేమూరి వెంకటరమణ .................... 22
24. జోకులు .................... 23
25. వి పార్వతీపుత్ర .. శనగన నరసింహస్వామి .................... 23
26. ANSWERS TO 20 QUESTIONS .................... 24,25
27. ANSWER TO AUG. PROBLEM OF THE MONTH .................... 25
28. బలపాలు .... విశ్వనాథ పావనిశాస్త్రి .................... 26
29. TEST YOUR FUEL IQ .................... 26
30. ANNOUNCEMENTS .................... 28
31. RAJALAKSHMI AWARD .................... 5


OUR ADVERTISER INDEX


RKVIDEO-3; PAUL R. RAJAN-3; KAMALA ENTERPRISES-4; TAJ MAHAL BOUTIQUE-6; DAMA VENKIAH-7; ALI APPLIANCES-8; VENKATA S GORTI-9; MURALI MANIKONDA-9; RAM KOLLURI-10; SHAMIANA-12; KRISHNA VEMPATY-12; STATE BANK-13; FLUSHING CARPET CENTER-16; VUTHOORI KASHINATH-17; N SETHIA-19; RAMESH SAKARIA-22; VRD SYSTEMS-22; NEETHA CORALS-23; RADHIKA NAGUBANDI-23; CORAL & JADE NOVELTY-25; AIRINDIA-27.


PATRONIZE OUR ADVERTISERS INVARIABLY

హైదరాబాదు వంశీ సంస్థ వారు మన సంఘమునకు, మన సంస్థకు ఎంతో సహాయ పడుతున్నారు. వారి "వంశీప్రియ"లో చేరుటకు సంవత్సర చందా: 20 డాలర్లు. యావజ్జీవ చందా: $116. వివరాలకు కి. రఘునాథ్‌ను సంప్రదించండి.

# వినాయక చవితి పండుగ విశిష్టత

విజ్ఞులైన మన పూర్వీకులు ఆ యా పర్వ దినాల పరమార్థాలను ఏర్పరచేటప్పుడు అవి మనుష్యులకు ఐహికాముష్మిక ప్రయోజనాలిచ్చే కార్యక్రమ సరణి ఏర్పరచారు. ఆ యా ఋతువుల్లో వచ్చే పత్ర ఫల పుష్పాలను పూజా. ప్రసాదాల నిమిత్తం యేర్పరచడంతో మౌలికమైన. ప్రత్యక్ష దైవమైన ప్రకృతి ఉపాసనకూడా చేసినట్లవడమే కాకుండా. "శరీర మాద్యమ్ ఖలు ధర్మసాధనమ్" అన్నట్లుగా ఆరోగ్య ప్రాప్తి కూడా అప్రయత్నంగా కలుగుచేస్తున్నది. అలాంటి ఉత్తమ పర్వదినాల్లో వినాయక చవితి ఒకటి.

విఘ్నేశ్వరునకు ఏక వింశతి పత్ర పూజ చేయటం అనూచానంగా వస్తున్న ఆచారం. భారతీయ సంస్కృతిలో అంతర్భాగమై ఆయుర్వేద శాస్త్రంలో ఈ ఇరవై ఒక్క పత్రాల ఆరోగ్య ప్రయోజనాలు విస్తారంగా తెలపబడ్డాయి. ఈ పర్వదినం నాడు వాటి ప్రాశస్త్యాన్ని స్మరించడం సందర్భోచిత మవుతుంది. బిల్వపత్రాల పసరు చర్మరోగ నివారిణి. ఉమ్మెత్తపత్ర రసం విష కీటకాల గాట్లు తొలగిస్తుంది. బదరీపత్రం గాత్రశుద్ధికి. ఉత్తరేణి పసరు దంత పటుత్వానికి తోడ్పడతాయి. గృహిణుల పాలిటి వరప్రసాదమయిన తులసీ పత్ర రసం నోటి పూతకు ఔషధంగా పని చేసి అస్వాస్థ్యాన్ని తొలగిస్తుందని తెలిపారు.

గణేశుని గరిక పోచలతో అర్చించడం వల్ల. వాటిస్పర్శ సర్పి. చిడుములాంటి వ్యాధులను తొలగిస్తుందని భావన. మన పెద్దలు మంత్రం వేసేటప్పుడు గరిక పోచలతో వ్యాధిగ్రస్తులను స్పృశించటం ఈ సందర్భంలో గమనార్హం. గన్నేరు పత్రాల పసరు తలలోని చుండ్రును తొలగిస్తుంది. దేవదారు పత్రాలు దుష్టక్రిమి నాశకాలు. జాజిపత్రం అజీర్ణ నివారిణిగాను. తక్కిన పత్రాలు కూడా యథాశక్తి ఆరోగ్యదాయకాలేనని ఆయుర్వేదభిషక్కులు అభిభాషిస్తారు

పైన తెల్పిన పత్రాలన్నీ పుష్కలంగా లభించేది వర్షఋతువులోనే. ఆ సమయంలోనే భాద్రపద శుద్ధ చవితినాడు వినాయక చవితి పర్వదినం సంప్రాప్తించటం ఎంతో సముచితం. మన పూర్వీకులు కూడా యీ సమయంలోనే పై పత్రాల నన్నింటినీ సేకరించుకొని. మందులుగా రూపొందించుకొని రోగులకు ఉపయోగిస్తుండేవారు. వినాయక చవితి పర్వదినం నాడు పైన తెల్పిన పత్ర పూజవలన ఇటు దైవభక్తిని. ఆరోగ్య రక్తిని కూడా సర్వజనులు సంపాదిస్తారు. ఈ పత్రపూజయే కాకుండా. వినాయకునకు నైవేద్యంగా సమర్పించే యితర సంభారాల్లోనూ అంతర్గర్భితమైన యెన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

విఘ్నేశ్వరునకు ఉడికించిన. తైలశూన్యమైన ఉండ్రాళ్ళను. కుడుములను భక్తులు ప్రధాన నైవేద్యంగా అర్పిస్తారు. ఈ భక్ష్యాలను దేవుని పేర మనమే ఆరగించటంవల్ల. శరీరానికి వీర్యపుష్టి కలగటమే కాకుండా. మేహ. పిత్తదోషాలు కూడా హరింపబడతాయి. తేలికగా జీర్ణమయ్యే ఈ ద్రవ్యాలను ఆహారంగా తీసుకోవటంవల్ల. ఉష్ణం కూడా హరిస్తుందని తెల్పబడింది. కొన్ని ప్రాంతాలలో నువ్వులు. బెల్లంకలిపి రూపొందించిన చిమ్మిలినికూడా భగవన్నైవేద్యంగా యివ్వటం వాడుక. దీనివల్లకూడా శ్వాసరోగాలు. అత్యుష్ణం. అజీర్ణం నశిస్తాయని వైద్యశాస్త్ర గ్రంథాల్లో వివరించబడింది.

ఆది దేవుడైన గణేశుడు విఘ్ననాయకుడేగాక సస్యాధిదేవత అని కూడా అభివర్ణించబడింది. ఆయన చేతిలో వున్న కంకి సస్యభావనను. వ్యవసాయదారుల కృషిని సూచిస్తుంది. సస్యనాశనియైన ఎలుకను ఆయన వాహనంగా చేసుకోవటంతో భక్తిప్రపత్తులతో తన నర్చించి కృషిచేసే రైతులకు పుష్కలంగా పంటల నందిస్తాడనికూడా భంగ్యంతరంగా ఆయన స్వరూపం ద్యోతకం చేస్తుంది. పుష్టికరమైన సస్య సంపద వుంటే ప్రజావళి ఆరోగ్యాలు పరిరక్షింపబడటంలో వింతలేదు. విఘ్నేశ్వరుని కుండ బొజ్జరూపం కూడా "తిండి కలిగితే కండగలదోయ్" అన్న వాక్కునుబట్టి ఆరోగ్యప్రాధాన్యాన్నే సూచిస్తుంది. సర్వవిఘ్నవినాశకుడైన గణేశుని వినాయక చవితినాడు పైన తెల్పిన పత్ర. ఫల. సంభార పురస్సరంగా పూజించిన భక్తజనులకు ఐహికారోగ్య సంపదను. ఆధ్యాత్మిక పరమపద ప్రయోజనం ఏకకాలంలో సంభవిస్తాయనటం నిర్వివాదాంశం. అట్టి సర్వమంగళ స్వరూపుడైన గజాననునకు నమస్సుమనస్సులు.

"అగజానన పద్మార్కమ్.
గజానన మహర్నిశమ్
అనేక దంతం భక్తానా మేకదంత
ముపాస్మహే"

—"సుచంద్ర"




**Now We Do on the Premises**
Professional quality transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**
From PAL (for India/Pakistan) to NTSC (for U.S.) or NTSC to PAL

• NO FLICKERING • NO COLOR DROP
• COPY AS GOOD AS THE ORIGINAL
Transfer done within 24 hours
at Very Competitive Rates

*Also Now Available Video Movies in PAL System*




Ask for Belani
**R.K. VIDEO DUB INC.**
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
(718) 639-2881 • (718) 779-5144 (Near Deluxe Cinema)
SHIPPING CHARGES REIMBURSED

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE
(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262

**Y.S. MURTHY**

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివే పాకు

- **OUR PRICES CAN'T BE BEAT**

CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.

- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**
MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

# కమలా ఎంటర్ప్రైజెస్
(201) 246-8262
శ్రీ వై.ఎస్. మూర్తి

- రకరకములైన పచారీ సామానులు, దినుసులు,
- బంగారు గాజులు, నాణెములు, గొలుసులు
- నగలు, పగడములు, ముత్యములు, గార్నెట్స్, క్రిస్టల్స్ మొదలగునవి
- చీరలు
- వీడియో సినిమాలు ($1/DAY)
- క్రొత్త కాయగూరలు
- కరివేపాకు
- సరసమైన ధరలు
- నాణ్యమైన సరుకులు

"తగ్గింపు ధరలు ప్రతివారం"

"వారంలో ఏడు రోజులూ"

- KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE
(ROUTE 27)
251 French Street
New Brunswick, NJ 08901



# TFAS REPRESENTATIVES WIN TANA AWARD: తె.క.స. సభ్యులకు తానా బహుమతి



SRIREKHA & SASHIKALA DAYANIDHI



BHARATI PRIYADARSHINI



SANGEETHA TEMBURNI

కుమారిలు శ్రీరేఖ దయానిధి (Age 13), శశికళ దయానిధి (Age 7), భారతీ ప్రియదర్శిని చిమ్మిరి (Age 10), సంగీత తెంబుర్ని (Age 14) గావించిన "యాత్రిక నృత్యము"నకు అయిదవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము, లాంగ్ బీచ్ కాలిఫోర్నియా, జూలై 5-7, 1985 లో పిల్లల కార్యక్రమ పోటీలలో ఇచ్చిన **"ఏకైక బహుమతి"** లభించింది శ్రీరేఖ, భారతి, సంగీతలు పద్మినీ లలిత కళా సమాఖ్యలో నృత్యము నభ్యసించారు. శశి తన అక్క దగ్గర నేర్చుకుంది. ఈ నృత్య నిర్దేశకులు నాట్యకళాభూషణ శ్రీ కృష్ణకుమార్. చిరంజీవులకు తెలుగు కళా సమితి తరఫున అభినందనలు.

MISS SRIREKHADAYANIDHI (AGE 13), SASIKALA DAYANIDHI (AGE 7), BHARATI PRIYADARSHINI CHIMMIRI (AGE10) AND SANGEETHA TEMBURNI (AGE14), WERE AWARDED THE ONLY PRIZE IN CHILDREN'S COMPETITION HELD AT THE FIFH TELUGU CONFERENCE OF NORTH AMERICA, LONG BEACH, CALIFORNIA, JULY 5-7, 1985. SRI REKHA, BHARATI AND SANGEETHA ARE STUDENTS OF PADMINI INSTITUTE OF FINE ARTS WHEREAS SASIKALA LEARNT DANCE FROM HER SISTER. "THE PILGRIM DANCE" WAS CHOREAGRAPHED BY NATYAKALAA BHUSHAN SRI KRISHNA KUMAR OF THE PADMINI INSTITUTE. TFAS CONGRATULATES THE ARTISTS. THEY PERFORMED ON BEHALF OF TFAS.

## RAJA LAKSHMI AWARD - 1985 WINNER
## 1985 రాజాలక్ష్మి బహుమతి గ్రహీత
## "MASTER MANDOLIN SRINIVAS"
## "మాస్టర్ మాండొలిన్ శ్రీనివాస్"

మదరాసులోని శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ ఈ సంవత్సరం బహుమతి మాస్టర్ మాండొలిన్ శ్రీనివాస్ కు ఇచ్చారని తెలుపుటకు సంతసిస్తున్నాము. చి. శ్రీనివాస్ పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లులో జన్మించాడు. తన ఆరవయేట గురువులైన శ్రీ రుద్రరాజు సుబ్బరాజు గారి దగ్గర సంగీతము నేర్చుకున్నాడు. 1981 లో తన 11 వయేట త్యాగరాజ ఆరాధన ఉత్సవములలో మొదటి ప్రదర్శన నిచ్చాడు. అదే సంవత్సరం మదరాసుకు తరలి వెళ్ళాడు. సాలూరు రాజేశ్వర రావు గారి ORCHESTRA లో పాల్గొన్నాడు. 1983 నాటికే అన్ని సంగీత సభలలో ప్రదర్శనలనిచ్చారు. 1983, 1984, 1985 సంవత్సరములలో, అమెరికా, మలేషియా, ఇండొనేషియా, పశ్చిమ జర్మనీ, సింగపూర్ మొదలగు దేశములను సందర్శించాడు. 1984 లో తమిళనాడు ప్రభుత్వము రాష్ట్ర విద్వాంసుడుగా నియమించింది. August 3, 1985 నాడు శ్రీ లాల్గుడి జయరామన్ చి. శ్రీనివాస్‌కు "సంగీత చూడామణి" బిరుదు ప్రసాదించారు. FESTIVAL OF INDIA తరఫున ప్రదర్శనకు ఎన్నికయ్యారు. రాజాలక్ష్మి బహుమతి గ్రహీతలకు మన సంఘ సభ్యులు డా. కే.వి. రావు గారు, డా. జ్యోతి రావు గారు అమెరికాలో $1500 బహుమతి నివ్వటం మనకు విదితమే. త్వరలోనే ఈ చిరంజీవి అమెరికా పర్యటించనున్నారు. తెలుగు కళా సమితి చి. శ్రీనివాస్ కు అభినందనలు తెలుపుతున్నది.

ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు డా. శ్రీ **వెంపటి చిన్న సత్యం** గారు MARCH/APRIL '86 లో FESTIVAL OF INDIA తరఫున అమెరికా పర్యటించి, మూడు నెలల పాటు, తమ శిష్యురాలితో సహా, పలుచోట్ల కూచిపూడి నృత్య శిక్షణ నివ్వబోతున్నారు. ఉత్సాహమున్నవారు డా. కే.వి. రావు (718) 886-4647 గారిని సంప్రదించండి. పూర్తి వివరములకై ముందు సంచికలను చూడండి.

ప్రస్తుత పార్లమెంటు సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు, కవులు, ప్రముఖ నాయకులు **శ్రీ జలగం వెంగళరావు గారు** ఆగష్టు 1985 అమెరికా పర్యటన సందర్భముగా, న్యూయార్క్ సిటీలో మహాత్మా గాంధీ సెంటర్ సభ్య సమావేశములో తెలుగు కళా సమితి ఆయనను సన్మానించింది.

ప్రఖ్యాత తెలుగు శిల్పులు శ్రీ జి.ఎల్. నారాయణ, శ్రీమతి **మణి నారాయణ** అమెరికా పర్యటిస్తూ న్యూయార్క్ లో మూడు నెలలపాటు వుండి పలు చిత్రములను, శిల్పములను ప్రదర్శించబోతున్నారు. మీకు కావలసిన వాటిని కూడా వారు రచించి ఇవ్వగలరు. వారు J.J. School of Art లో శిక్షణ పొంది. మూడు దశాబ్దములపాటు ఈ కళోద్ధరణకై పాటుపడుతున్నారు. వారి కళాచాతురి ఇండియాలో పలుచోట్ల ప్రదర్శింపబడింది. వివరములకై డా. కే.వి. రావు, (718) 886-4647 గారిని సంప్రదించండి.

జగద్రక్షకులు, సాధు తత్వరులు శ్రీ లక్ష్మీనారాయణులు వారి దేశాటనలలో అమెరికా కూడా విచ్చేస్తున్నారనే అను కొంటున్నాము. ప్రతివారూ వారిని యథావిధిని అర్చించి, అర్చించి కృతార్థులవ్వగలరని ఆశిస్తున్నాము.

AN EXCITING SUNDAY AFTERNOON WITH SRI BAPU AND MS. RAGINI CHOKSHI.

Recently I had the opportunity to see a Bharathanatyam performance in the Tanjavur style. On July 28, 1985, Mrs. Ragini Chokshi, a Bhartanatyam teacher and a graduate IN Fine Arts from Bombay performed the dance. I enjoyed the dance very much.

I could immediately tell that Mrs. Chokshi was a high quality performer expecially when she depicted Ramayana. The highlight of the story was when she expressed the "Navarasas" (Nine different emotions) with fine facial and eye movements. Mrs. Chokshi also performed a dance of Lord Shiva. The brisk and powerful movements showed the intensity of Tandavam.

I noticed that Mrs. Chokshi's energy was boundless as she danced for two hours straight only to take a break to explain each item coming up. I have to admire her for being able to do traditional Bharatanatyam so well, even though she was neither born nor brought up in South India. This shows her great devotion to dance.

Also participating in the program was Sri Bapu, the famous Indian artist and film director. He came to attend the Fifth TANA conference in Los Angeles. Sri Bapu displayed many of his drawings and water color paintings that day. He has an unique style which makes you notice what eh wants to say instantly, but he does it very subtly. The drawings have extraordinary detail so just by looking at one picture, an observer can gain much knowledge on different lifestyles. Sri Bapu's simple one line jokes eritten with some of his cartoons ahve you think about everyday life more seriously. To get the wonderful experience of Sri Bapu's art, you will have to see it, not merely read or hear about it. For being such a great artist, he is a very simple and humble man.

Ragini Chokshi communicated through dance movements and Sri Bapu communicated through art. I understood them both though they did not say mauch through words -- That shows how talented they are. ---- RAJITA BHAVARAJU, AGE 13, PARSIPPANY, NEW JERSEY.

PROBLEM OF THE SEPTEMBER '85 MONTH: MY ANTIQUE CHINA CLAY WATCH FELL ON THE FLOOR AND BROKE INTO THREE PIECES AND THE NUMBERS IN EACH PIECE ADD UPTO 25, 26, 27 RESPECTIVELY. SUPPOSE IT BROKE INTO 4 PIECES AND THE NUMBERS IN EACH PIECE ADD UPTO 4 CONSECUTIVE NUMBERS. WHAT WOULD BE THE NUMBERS IN EACH PIECE. (DON'T BREAK 10, 11, 12 INTO TWO NUMBERS






4811 Stelton Rd.
South Plainfield
N.J. 07080

(201) 753-0620

TAJ MAHAL BOUTIQUE & SUPER MARKET

* Full line of Indo-Pak Groceries
* Spices, Nuts, Sarees
* Appliances 110v & 220V and Accessories
* Fresh Vegetables Every Week
* Audio & Video Cassettes
* 2000 Movies in VHS Video in Hindi, Tamil, Telugu, Malayalam, Punjabi, Pakistani and also English.

VISIT US AND TRY OUR SERVICES

Store Hrs: Tuesday thru Saturday 11 A.M. to 8.30 P.M.
Sunday 11 A.M. to 7.30 P.M.
Monday Closed.

[We accept Mail Orders by UPS or COD]

Youth Forum

K.V.Rao.



TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month, 20 interesting and intriguing questions, some real brain teasers, some easy ones, will be given. Correct answers with some details will be provided elsewhere in this issue.
Readers are requested to contribute to this. Ed.

1. Humans can be identified by their finger prints. How do you identify gorillas ?
2. Which is the 'premier Bridge City' in the world ?
3. Which bridge in the world handles most daily traffic ?
4. Squirrels are found in most countries in the world, except two; which ones ?
5. On Dec 3rd, 1941, one Admiral of US Navy remarked that Pearl Harbour will never be attacked by air. Who is this big guy ?
6. Chicago's busiest O'Hare International airport is named after whom ? Why?
7. When did Nuclear (bomb) age start ?
8. Which is the best non fiction novel/book of 1984 ?
9. How many cities in USA have more than a million population ? Which one of them, has shown a good growth ?
10. What was the price of a first class stamp when it was introduced in USA ?
11. Where do you get the highest tides (of ocean) in the world ?
12. Which is the largest insect on the earth ?
13. What does "Soviet" in Soviet Union mean ?
14. Who is manufacturing world's smallest twin engined aircraft ?
15. Can any bird live without eating for a month ?
16. Amongst the heavyweight boxing champions, who retired 'undefeated', but 'came back' - only to be defeated ?
17. In which book of the bible does the 'Ten Commandments' appear ?
18. What are 'Yakshaprasnas' in Indian language (any language) ?
19. After foiling some would be assasins, which African leader said :"I ate them before they ate me !" ?
20. In English, which letter begins the fewest words; and which letter is found in the fewest words ?

Answers on page 24,25


**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

01845128

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654

NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

(212) 565-6516

OPEN 7 DAYS

# ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

**MAIL ORDERS EXUCETED PROMPTLY**

**BIGGEST EXPORTER OF 220V APPLIANCES TO INDIA**

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

# అమెరికా అనుభూతి

తెలుగు జ్యోతి సంపాదకులకు నమస్సులు:
లాస్ ఏంజల్స్‌లో జరిగిన ఐదవ తెలుగు సమ్మేళనములో నేను పాల్గొన్నాను. అప్పుడు జరిగిన 'కవితా గోష్ఠి'లో నేను వినిపించిన గేయం మీ సంచికలో ప్రచురణార్థము పంపుతున్నాను.
'తెలుగు కళా సమితి' ద్వారా, తెలుగు జ్యోతి పత్రిక ద్వారా అమెరికా ప్రాంతంలో తెలుగు సాహితీ సంస్కృతుల పరివ్యాప్తికి మీరు చేస్తున్న కృషికి నా అభినందనలు. (ఇక్కడ నేను చూసిన అన్ని పత్రికల్లోకి తెలుగు జ్యోతి సాహితీ పత్రికగా నాకు గోచరించి నా కవితను పంపించాలనిపించింది.) ముందుగా తెలిపితే మీ పత్రికకై నా వ్యాసం వ్రాయగలను.

అంబుధులు దాటి
అంబరాల అంచులు తాకి
అరుదెంచాను అమెరికా సీమలో
అందుకున్నాను అపూర్వానుభూతులు

విశాలమైన వీధులు
బారులు తీర్చిన కారులు
వెలుగులు నింపే దీపాలు
వెల్లివిరిసే చైతన్య రూపాలు

రకరకాల నాగరికతలకు నిలయం
విభిన్న సంస్కృతుల సమ్మేళనం
మానవతా విలువలకు ప్రతీక
ప్రజాస్వామ్యానికి పతాక

లాస్ ఏంజల్స్‌లోని లాంగ్ బీచ్‌లో
స్నేహపూర్వకంగా సాచిన హస్తాలు
చిరునవ్వుల స్వాగత తోరణాలు
ఎటు చూసినా తెలుగుదనం
ఎదలోపలి తీయదనం

ఇవి కలకాలం నిలిచిపోయే గుర్తులు
మరపురాని మధురానుభూతులు.

రచన — డా. ఎస్.వి. రామారావు
, రీడర్, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
, అధ్యక్షులు, శ్రీనివాస సాహితీ సమితి హైదరాబాదు.
, ఇతర రచనలు:
'తెలుగులో సాహిత్య విమర్శ - అవతరణ వికాసములు'
, అన్వేషణం - సాహిత్య వ్యాస సంకలనం.

(డా॥ ఎస్.వి. రామారావు గారి ఆప్యాయతకు, స్నేహసౌశీల్యతకు కృతజ్ఞతలు - — కె.ర. — )

WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street
Suite 710
BRONX, NY 10451.

(212) 292-4403

01845128 4

Century 21 ®
REALTOR® MLS

ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment property
- Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

Each Office is Independently Owned and Operated

"SUBBARAO"

ANSWERS TO THE BRAIN TEASERS '1' PUBLISHED IN THE August '85 ISSUE OF TELUGU JYOTI

1. Seven and five. These become four and eight (double) or six and six (equal).
   Algebraic solution: Assign 'x' and 'y' to the top and bottom groups.(a) x+1 should equal to double of y-1 - First Statement; (b) x-1 should equal y+1 - Second Statement.
   (a) $x+1 = 2(y-1)$ or $x+1 = 2y-2$ or $x = 2y-2-1 = 2y-3$
   (b) $x-1 = y+1$ or $x = y+1+1 = y+2$ (c) From a & b $2y-3 = y+2$ or $y = 5$.
   (d) From statement b $x = y+2$ or $5+2 = 7$. (e) Therefore, $x = 7$ and $y = 5$.

2. This is tricky, isn't it? The bandit said, "Oh! Respected King, you are going to have your firing squad shoot me." Then he had to be freed, by king's own words. If the King were to have him shot, the bandit's statement would have been true, in which case the bandit must have been hung and not shot. On the other hand, if the bandit were to be hanged till death his statement would have been false, in which case he must have been shot and not hung. Logic sometimes saves life!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!

3. This can be solved using the same technique as in 1. The devotee had seven gold coins and gave away six coins at each temple.

4. The merchant hs one pound, three pound, nine pound and twenty seven pound weights. This is how it works. Pick any number, say he needs to weigh out 22 lbs.: 27+3+1 on one side and nine lbs on the other side. All the numbers can be worked out this way.

5. Were these tough or easy?? 91, 127 :: The difference in successive numbers is 6,12,18,24 which is a progression. The next number is 30 which is added to 61 to get 91. 36 is the next number to be added to 91 to make 127. (b) 13, 162. This is really a combination of two series. Alternate numbers 1,4,7,10 is a simple progression of adding threes. The remaining alternate numbers 2, 16, 18, 54 are the numbers keep tripling.

6 & 7 for variety for those who don't like arithmetic.

6. The husband can never see the wife as his own widow. He had to be dead for her to be widow.

7. CHURCH. CH is the first and also the last. UR (you are) in the middle.

(THIS MONTH'S BRAIN TEASERS ARE ON PAGE 11 . YOUR COMMENTS ARE VERY MUCH APPRECIATED...ED

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

## BRAIN TEASERS - 2 (September 1985)

Compiled by "SUBBARAO"

"I sincerely hope that you have enjoyed solving the problems in the previous issue. We present some more this time.

1. You have a large container of sugar. You ahve to measure out exactly 4 oz of sugar for a recipe. But you only have two measuring cups 5 and 3 ozs. exactly. How do you do it?

2. You are carrying out a chemistry experiment. It calls for stopping a chemical reaction in nine minutes exactly. You only have two old fashioned hour glass type of sand clocks that measure 7 minutes and 4 minutes. Can you stop the reaction in 9 minutes?

3. There are these three girls in the class known to be very smart, Seeta, Neeta & Geeta. The teacher wanted to test how smart they really are. So, he showed them a box that has three red hats and three green ahts. He put one hat on each one of them. Each of them can only see what the others are wearing. The teacher asked, " Raise your hand if you see a red hat?" All three raised their hands. He, then asked, " Any one of you know what colored had you are wearing?" There was a minute's silence and then Geeta said " I am wearing a red hat." How did she figure it out? Use your logic.

4. Ther is this spider who built its web on a tree trunk at 9 feet from the ground. The spider fell to the ground off its web one day. It started to climb back. The trunk is very slippery and spider is tired too. It is able to climb only 3 feet every 5 minutes and slipped off 2 feet. How long does it take to reach its web?

5. Fill in the blanks: A. 3 5 7 10 11 15 15 -- --;B. A C F J O __ __
C. 18 26 44 82 __; D. 1 2 4 6 7 18 10 __ __

6. Look at the magic word square on the side. It has the same words whether you read across or downwards. Can you create some five letter squares? How about six letter squares. You will get an honorable mention in the next issue if you send to the editor.

| | | | | |
|---|---|---|---|---|
| W | H | E | A | T |
| H | E | A | T | H |
| E | A | G | L | E |
| A | T | L | A | R |
| T | H | E | R | E |

7. There is this man who checked into a fancy lodge. He had no money and arranged to pay with gold. He has a chain of gold links. He paid one link every morning. His chain had seven links. He was able to make only one cut of the chain and stayed in the lodge for seven days fulfilling his obligation to pay one link every moring. How washh the cut made? ...... )FOR ANSWERS SEE NEXT ISSUE. (OCTOBER 1985).




ఏకపత్నీ వ్రతము
ఎలుగెత్తు మన
మతము
వేల్పు భార్యలా:
శతము
ఓ కూనలమ్మా!

— ఆరుద్ర




## ఓ వినాయకుడా !

తిన్న తొండము నీది
దిన గండమే నాది
చనవుగా నను బ్రోవు
మో వినాయకుడా !

ఏకదంతము నీది
శోకమంతము నాది
శోకమంతము దీర్చు
మో వినాయకుడా !

పెద్ద కడుపే నీది
పేద గడపే నాది
పేదతనమును బాపు
మో వినాయకుడా !

వామ హస్తము నీది
కాముకత్వము నాది
ప్రేమ తత్వము నీయు
మో వినాయకుడా!

మెల్ల చూపులు నీవి
ఎల్ల తలపులు నావి
చల్లగా కాపాడు
మో వినాయకుడా !

మందహాసము నీది
మందకోసమె యిది
ఎందుకా పరిహాస
మో వినాయకుడా !

గుజ్జు రూపము నీది
కోప తాపము నాది
కోప తాపము బాపు
మో వినాయకుడా !

ఒజ్జవైతివి నీవు
బుజ్జిగాడిని నేను
విఘ్నలన్నీ ఒనగు
మో వినాయకుడా !

— రాయల సత్యనారాయణ

("తొండము నేకదంతమును" అనే పోతన్నగారి పద్యం ఈ కవితకు ప్రేరణ)

# ఎవరు మేకపిల్ల?




పి.నాగలక్ష్మి

తన చేతిలో పనికాబట్టి బస్సును ఓవర్ స్పీడులో పోనిచ్చాడు గాని. బస్సు క్రింద పడబోయిన మేక పిల్లను మాత్రం బతికించలేకపోయాడు డ్రైవరు. చుట్టూ మూగిన జనం తనని వదలరని తెలిసి బస్సు దిగాడు. అతనితో పాటు ఆర్.టి.సి. ఉద్యోగులందర్నీ తిడుతున్న జనం తమ ముందు ఆగిన కారులో నుంచి దిగివస్తున్న రాజకీయ నాయకుడు వినాయకరావుని చూసి ఆశ్చర్యంతో మూగవోయి ప్రక్కకు తప్పుకున్నారు.

"ఏమైందిరా మల్లిగా?" చుట్టూ కలయ జూస్తూ అడిగాడు.

"ఈ డ్రైవరు బస్సు ఇస్పీడుగా తోలు తుండాడయ్యా! నా మేక బస్సు క్రిందపడి చచ్చిపోనాది" మల్లన్న మాటలని మధ్యలోనే అందుకున్న డ్రైవరు "అదికాదార్! నేను మామూలు స్పీడులోనే వెళ్తున్నాను. వీడి మేకే నా బస్సుకు అడ్డుపడి చచ్చిపోయింది" అన్నాడు

"అసలు మీదే ఊరు? ఈ ఏరియా కాదనుకుంటా!"

"మాది విజయనగరమండీ! పదిరోజుల క్రితమే బందరు బస్సు డిపోలో జాయినయ్యాను."

అయితే ఇతను మన నియోజక వర్గ ఓటరు కాదు కాబట్టి బెదిరించొచ్చు- మనస్సులో అనుకుని "మీ ఆర్. టి. సి. వాళ్ళ కళ్ళు నెత్తిమీద ఉంటాయి. బస్సులు రోడ్ల మీద నడవండయ్యా అంటే పశువుల మీదా మనుష్యుల మీదా నడుపుతుంటారయ్యా! సరే అయిందేదో అయింది. ముందు వీడికి నష్టపరిహారమివ్వు."

"నా తప్పేమీ లేదార్!" అన్న డ్రైవరు మాటలు విన్పించుకోకుండా. "ఏరా మల్లిగా! మేక రేటు ఎంతుంటుంది?" అని అడిగాడు వినాయకరావు.

"నూటయాభై రూపాయలుంటుందండయ్యా!"

"ఒక పాతిక తగ్గించుకోరా! పాపం. నూట పాతిక రూపాయలిస్తాడు తీసుకో!"

డ్రైవరు డబ్బు యిచ్చి వెళ్ళిపోయాడు.

వినాయకరావు "ఒరేయ్! నీకు ఓటుందిరా?" మల్లన్నను అడిగాడు.

"నాకు. మా ఆడదానికి. నా కొడుకు. కోడలికికూడా ఉందయ్ దొరా!"

"ఈసారి ఎలక్షన్స్‌లో మీ ఓట్లన్నీ నాకేయండిరా!" అని నాలుగు ఓట్లుకొనే అవసరం తప్పినందుకు సంతోషిస్తూ కారెక్కి వెళ్ళిపోయాడు. మరి వందలు. వేలుపోసి ఓట్లు కొనాలంటే మాటలా?

అంతకు ముందు ఒకసారి వినాయకరావు తన కారు క్రింద పడిన మేకపిల్లను చూసి. కారు కూడా దిగకుండానే "చాలా మేకలున్నాయి. నీకు నష్టం లేదులేరా! చక్కగా యింటికి తీసుకుని వెళ్ళి. మాంసం వండుకుని హాయిగా తినండి." అనేసి సాగిపోయాడు.




## తమ్మన్న

"క్లాసు రూమంతా ఏమిట్రా అలా వెతుకుతున్నావ్?" అడిగాడు రాము సోముని.

"ఏం లేదు. హెడ్ మాస్టర్ మన క్లాసు మీద ఒక కన్నేసుంచానన్నాడు. ఎక్కడేగాడా అని...." చెప్పాడు సోము.

—కొమ్మినేని ప్రసాద్. గుంటూరు

*SHAMIANA*

**SHAMIANA SWEET CENTER**
*DIV. OF MAYA OVERSEAS FOOD INC.*

72-27 37TH AVE.
JACKSON HTS. N.Y. 11372.

SWEETS,SNACKS & SAVOURIES OF INDIA AND PAKISTAN

CONTACT MRS. MODI FOR SPECIAL PRICES ON BULK PACKINGS OF SWEETS, SAMOSAS(ALL TYPES), AND OTHER SAVOURIES FOR *TFAS* READERS.

(718) 458-8512

*MAIL ORDERS PROMPTLY EXECUTED.*

**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS (PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# అమెరికాలో తెలుగు బడి

- భావరాజు పరబ్రహ్మమూర్తి
PARSIPPANY, NJ.

"నీవే తల్లివి, తండ్రివి ...... నిన్ను తలంచి పుస్తకము చేతన్ బూనితిన్ .... ఎవ్వనిచే జనించు ..... నిజముగ కృష్ణా." మూడు పద్యాలు కలిపి చదివేసినా ముద్దుగానే అనిపించింది అమెరికాలో పుట్టి పెరిగిన చిన్ని పాపాయి కనుక.

"అబ్బ, ఈ తెలుగులో ఇన్ని అక్షరాలు, కొమ్ములు, వత్తులు ఎందుకో! ఇంగ్లీషు ఎంత సులభం," అనుకుంది కొంచెం పెద్దయి పోయాననుకున్న అమ్మాయి, కాయితం మీద ఏదో వ్రాసి పక్క అమ్మాయికి చూపించి నవ్వుతూ.

"కొంచెం నోరు తిరగడం కష్టంగా ఉంది" అంటూ తనే తిరిగి పోయింది, ఒక బుల్లి అమ్మాయి "సరస్వతీ నమస్తుభ్యం," అని చెప్పబోతూ.

తను వ్రాసే అక్షరాలు వంగిపోతూ, పడుకొంటూ ఉంటే తోడుగా తను కూడా అర్ధ పడకావస్థలో ఉన్నాడు ఒక అబ్బాయి, తెలుగు బడిలో.

ఇంగ్లీషులాగ వినిపిస్తోన్న తెలుగు పద్యం మరొక అబ్బాయి చదువుతోంటే, తెలుగులాగ వినిపించిన మా చిన్నప్పటి ఇంగ్లీషు పంతులుగారు చదివిన ఇంగ్లీషు పద్యం కన్నా బాగానే ఉందనుకున్నాను.

ఇవన్నీ ఏదో సరదాకి, కొంచెం అతిశయోక్తితో వ్రాశాను కాని నిజానికి పదివారాలలో MORRIS COUNTY TELUGU SCHOOL లో అమెరికాలో పుట్టి పెరిగిన మన పిల్లలు నేర్చుకున్న తెలుగును చూసి, విని మనం గర్వ పడవలసినదే. వారానికి ఒక గంట పాఠంలో వ్రాయడం, కొంచెం చదవడం, పద్యాలు చెప్పడం పిల్లలకి గొప్పే, అంతకంటే ముఖ్యంగా ఇద్దరు పంతులమ్మలకు (అల్లా అంటేనే బాగుందట, పోనీ టీచర్లు అందాం!) గొప్ప విషయమే.

వేసవికి తెలుగు బడి మూసేస్తూ జరిపిన వనభోజన సమయంలో అందరూ మళ్ళీ సెప్టెంబరులో ఏ విధంగా, ఎక్కడ తెలుగు పాఠాలు మొదలు పెట్టాలి, ఎటువంటి ఏర్పాట్లు చేయాలి వగైరా ముచ్చటించుకున్నారు. అందరు చిరునవ్వులతో, గుసగుసలాడుకొంటూ, Low Volume కంఠాలతో, అప్పుడప్పుడూ తెలుగు సంఘాలలో అయ్యే కమిటీ మీటింగులలాగ కాకుండా మాట్లాడుకున్నారు. (మరి మర్నాడు ఫోనులో ఒకరితో ఒకరు మాట్లాడుకున్న విషయాలు మనకి తెలియవు.)

"ఆంధ్రులకు ఆరంభ శూరత్వమనంది. అమెరికా ఆంధ్రులకు అది కూడా అంత లేదు. మరొక ఏడాది ఆగండి. మీ తెలుగు బడి దెబ్బలాటలలో, వాగ్వాదాలలో టకీమని ఆగిపోతుంది," అని ఇరవై ఏళ్ళ నుంచి అమెరికాలో వున్న ఒకాయన కొంచెం తెల్లబడుతూన్న గడ్డం దువ్వుకుంటూ జోస్యం చెప్పారు. "అబ్బే! అల్లాగ ఎప్పుడూ జరుగదు" అని పైకి అన్నా లోపల ఆయన అన్నది నిజం కావచ్చుని అనుమానం వచ్చింది. అల్లాగ జరుగకుండా ఉండాలంటే ఏం చెయ్యాలి? బడి నడిపే భారం పిల్లలకే వదిలేస్తే మంచిదేమో!

గొప్ప-బీద, నలుపు-తెలుపు, కులం-గోత్రం, మాతృభాష -- ఈ విభేదాలు మనం చెప్పనన్నాళ్ళు మన పిల్లల మనసులు నిష్కల్మషంగా వుంటాయి. వాళ్ళ నిర్ణయాలు వాటి మంచి చెడ్డల బట్టి జరుగుతాయి. కాని ఈ భేదాల మీద ఆధారపడవు. చదువులు, ఆటలు ఏవి ఎల్లాగ ఉన్నా, పుట్టినప్పుడు లేని భేదాలు పెద్దయ్యాక రాకుండా పిల్లలను పెంచగలుగుతే అంతకన్నా కావలసిన సంస్కృతి మరేముంది!!!

# అమ్మా! శ్రీవాణీ!!

- శ్రీ ఈశ్వర వేణుగోపాల్
MATAIRE, లూయీషియానా

అమ్మా శ్రీ వాణీ! నా పూజనే గొని
ముదమార దరిచేర్చి లాలింపరాదా!
ఇమ్మహి నీ కన్న వేరె తల్లెవరమ్మా
సమ్మతి మీరగ వరముల నిమ్మా! ... "అమ్మా"

కమలజ ప్రియరాణీ! కమనీయ మృదువాణీ
రమ్య వీణా వాదినీ! నిఖిల చదువుల తల్లి
చిన్ననాటనె నీదు బీజాక్షరముల మదిని
నాటగ జేసిరి మా కుల గురువర్యులు
నాదు పలుకున రమ్య రూపము నీదే
నాదు కవనమునందు రసభావన నీవె "అమ్మా"

శార్వాణీ! గీర్వాణీ! గిరిజా సహోదరి
కాళిదాస వ్యాస భాస కుమారుల తల్లి
కావ్యావళి నీ కంఠాభరణములుగ
కన్నీరె పన్నీరుగ నీ పదములు కడిగెద
అక్షరములె అర్చనకు బహుసుమములుగ జేసి
ఆత్మనే దోసిలిడి నైవేద్యము బెట్టెద
పర్యంక సీమలో కూర్చుండ జేసి
అనుకంపామృత వర్షము కురిపించి
పరమ సాయుజ్య పథము చేర్చి నను బ్రోవుమా "అమ్మా"


You have a friend



FOR YOUR EVERY BANKING NEED

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account
INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business
OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.
* OUR SPECIALITY – BANKING BY MAIL *

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి 1985 ఉగాది మినీకథల పోటీలో రు.250/-లు.బహుమతి పొందిన కథ

# బుట్ట బొమ్మలు

భట్టిప్రోలు కృష్ణమూర్తి

విశాఖపట్నంలో సబ్ జడ్జిగా ఉంటున్న జగదీశ్ హైదరాబాద్‌లో కాలేజీ లెక్చరర్‌గా ఉన్న స్నేహితుడు రమా కాంతాన్ని చూడడానికి వచ్చాడు. మాటలాడే సందర్భంలో రమాకాంతం అన్నాడు "మనకు బి.ఎలో క్లాస్‌మేట్ బాపిరాజు జ్ఞాపకం లేదూ? ఇప్పుడు ఊళ్లోనే ఉన్నాడు-సేల్స్‌టాక్స్ ఆఫీసులో హెడ్‌క్లర్క్‌గా!"

"మంచి సరదాగా ఉండేవాడు. వెళ్లి కలుద్దాం ఒకసారి."

పదకొండు గంటలకు ఆ ఆఫీసుకు వెళ్లి బాపిరాజును కలుసుకున్నారు వాళ్లు. వాళ్ల రాకకు ఎంతో పొంగిపోయాడు అతడు.

కాంటీన్‌లో ఫలహారమూ, కాఫీ, బాతాఖానీ పూర్తయిన వెనుక "ఇంక మేము వెళ్తాం, సాయంత్రం రా మా ఇంటికి" అన్న రమాకాంతం ఆహ్వానం అందుకుని బాపిరాజు "మా సి.టి.ఓ. రాజారావు చాలా మంచివాడు. ఒకసారి రండి, ఇంట్రడ్యూస్‌చేస్తాను." అని వాళ్లను తన బాస్ గదిలోనికి తీసుకువెళ్లాడు. ఆ గదిలో పరదాలు తొలిగించుకుని లోపలికి అడుగు పెట్టిన జగదీశ్ అక్కడ మెత్తల కుర్చీలో కూర్చున్న మనిషి మొహం చూడగానే నివ్వెరపడి రెప్పవేయకుండా అటు వైపే చూస్తూ అలాగే ఉండిపోయాడు. ఆ ఆఫీసరు కూడా త్రుళ్లిపడినట్లయి జగదీశ్ మొహమే చూస్తూ ఉండిపోయాడు కొంతసేపు.



అంతకుముందు రోజురాత్రి విశాఖనుండి హైదరాబాద్‌కు గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్నాడు జగదీశ్. శీతాకాలం కావడం వలన రైలు అనకాపల్లి చేరేటప్పటికే బాగా చీకటిపడిపోయింది. తుని స్టేషన్‌లో రైల్వే ఉద్యోగి ఒకడు ఇద్దరు స్త్రీలను తోడుకునివచ్చి జగదీశ్ కూర్చున్న బెర్తుకు ఎదుటి బెర్తు మీద వాళ్లను కూర్చోపెట్టి దిగిపోయే ముందు జగదీశ్ ఏ ఊరు వెళ్తున్నాడో కనుక్కొని అన్నాడు "మా అమ్మగారూ, మా చెల్లి శిరీషా, కాజీపేట వెళ్తున్నారు. కొద్దిగా చూస్తూ ఉండండి. ఒంటరి ఆడవాళ్లు." "అలాగే..." అన్నాడు జగదీశ్.

జగదీశ్‌ది క్రింద బెర్తు, ఆపై బెర్తుల వీళ్లిద్దరూ అతని ప్రక్కన కూర్చుని ఉన్నారు. ఒకడు తెల్లగా సన్నగా ఉంటే రెండవవ్యక్తి నల్లగా భారీగా ఉన్నాడు.

రైలు రాజమండ్రి చేరుకునేలోగా ఆ తెల్లని వ్యక్తి కాళ్లుచాపి శిరీష కాళ్లకు తగిలించడం, ఆ అమ్మాయి మొదటిసారి కాళ్ల వెనుకకు తీసుకోవడం, రెండోసారి ఆ వ్యక్తికాళ్లు తగిలినప్పుడు చిరాకుగా మొహంపెట్టి అతని వైపు చుర చురచూడడం, ఆ మనిషి చిరునవ్వు నవ్వుతూ 'సారీ' అనడం గమనించాడు జగదీశ్.

రాజమండ్రి స్టేషన్‌లో ఆ బాక్స్‌లోని అయిదుగురూ భోజనాలూ, టిఫినూ సాగించారు. కాంటిన్ సర్వీస్ భోజనాలు చేస్తున్న తన పక్క వ్యక్తుల వైపునుండి వస్తున్న గాలిలో బరువైన విస్కీ వాసన ముక్కుపుటాలకు తగిలి వారివైపు వింతగా చూశాడు, టిఫిన్ చేస్తున్న జగదీశ్. ఇద్దరూ పెద్దమనుషులలాగే కనిపిస్తున్నారు. కాని వాళ్లసంభాషణ మటుకు వినికిడిలో ఆడవాళ్లు ఉన్నారు అన్న స్పృహ లేకుండా అసభ్యంగా సాగుతుంది.

రైలు గోదావరి వంతెన మీద వెళ్తున్నది. అటు తిరిగి పడుకున్న తమకాళ్ల పట్టున సీటు చివరకూర్చుని ఉంది శిరీష. ఆమె లేచ తల్లిని లేపి మధ్య బెర్తు బిగించడం మొదలుపెట్టింది. జగదీశ్ ఆమెకు సాయంచేయగా థాంక్స్ చెప్పింది. రైలు కొవ్వూరు చేరేటప్పటికి ఎవరి బెర్తులలో వాళ్లు సర్దుకున్నారు.

బెజవాడ వదిలి వాయవ్య (నార్త్‌వెస్ట్) దిశగా వెళ్తున్న ఆ పెట్టెలో ఊదారంగు బల్బు వెలుగుతూంది. గాఢ నిద్రలో ఉన్న జగదీశ్ "సార్, సార్..." అన్న పిలుపువిని ఉలిక్కిపడి లేచికూర్చుని ఎదుట నిలబడిన శిరీషను

చూసి ఆశ్చర్యంగా "ఏమిటయిందమ్మా?" అని అడిగాడు. ఆ అమ్మాయి నెమ్మదిగా అంది "ఈ మధ్య బెర్తుమీద పెద్దమనిషి నన్ను అల్లరి పెదుతు న్నాదు. ఇప్పటికి రెండు మూడుసార్లు నా బెర్తువైపు చెయ్యిజాపి నన్నుతాకాదు. కొద్దిగా మీరు గట్టిగా చెప్పండి."

జగదీశ్ లేచినిలబడి నిద్రనటిస్తున్న తెల్లవ్యక్తిని తట్టి లేపుతూ "ఏయ్ మిష్టర్ లే——" అన్నాడు చిరుకోపంతో. కళ్లు నులుపుకుంటూ లేచికూర్చున్న ఆ వ్యక్తి చిరాకుగా మొహంపెట్టి అన్నాడు "ఏమిటిది—నిద్రపోతుంటే డిస్టర్బ్ చేస్తూ?"

"చూడండి, మీరు పెద్దమనుషులా కనిపిస్తున్నారు. పెద్దమనిషితరహాగా నడుచుకుంటే మంచిది."




"ఏమిటామాటలు?" అంటూ కిందకి దిగి జగదీశ్‌ను గద్దించాడు ఆ వ్యక్తి.

"ఈ అమ్మాయి నడగండి చెప్తుంది. తాగొచ్చుగాని కంట్రోల్‌లో ఉండడం కూడా అలవాటు చేసుకోవాలి..."

"మర్యాదగా మాట్లాడు..."

"నువ్వే మర్యాదగా మాట్లాడు..."

ఇద్దరి వాదనా అంతకంతకు హెచ్చు స్థాయికి చేరుతూంది. అందరూ మూగారు అక్కడ. చివరకు అందరూ తననే నిందించడం చూసి తెల్లవ్యక్తి అందరికీ నమస్కారం పెట్టి "పొరపాటున నిద్రలో చేయి విసిరి ఉంటాను. క్షమించండి." అని తన డాన్‌జు అనే కార్యకలాపాలకు స్వస్తి చెప్పి తన బెర్తులో పడుకున్నాడు.

బాపిరాజును తప్పకుండా సాయంత్రం రమ్మని చెప్పి రిక్షాలో కూర్చున్న తర్వాత ఈ సంగతి రమాకాంతానికి చెప్పి నవ్వుతూ అన్నాడు జగదీశ్.

"అదీకారణం ఆగదిలో అడుగుపెట్టగానే నేను నివ్వెర పడడానికి ఆ తెల్లవ్యక్తే ఈ సి.టీ.ఒ! నన్ను చూడగానే డంగయిపోయాడు!"

"అదా? మీఇద్దరూ అలా ఒకరినొకరు నివ్వెరపడి చూసుకోడానికి కారణం? అయినా నిన్న రాత్రి అంత దూరం వాదనలో వెళ్లినవాళ్లు మళ్లా రెండు నిమిషాల్లో సరుదుకుని ఆ సంగతి జరగనట్లే ఎలా సరదాగా మాట్లాడగలిగాడో అని ఆశ్చర్యంగా ఉంది."

నవ్వి అన్నాడు జగదీశ్ "ఏముంటుంది నటనకి?

అందరం బుట్ట బొమ్మలమే!"

"అంటే?"

ఒకసారి జగదీశ్ తన ఇరవై ఏళ్ల వయసులో గుణుపురం-నవపడాలైట్‌రైల్వే పాసింజర్‌లో ప్రయాణం చేస్తున్నాడు. ఆ రైలులో పైన కిరసనాయులు దీపాలు పెడ్తారు. కొద్ది దూరం వెళ్లగానే అన్నీ కునుకుతాయి. కునకకపోయినా పేరుకి మటుకే దీపాలలా వుంటాయి అవి. జనసమ్మర్దం బాగావుంది రైలులో. కిటికీ దగ్గర కూర్చున్న జగదీశ్‌కి ఎదురుగా కూర్చునివుంది తెల్లగా నిండుగా అందంగా ఉన్న ఒక ఇరవైఏళ్ల అమ్మాయి. ఆమె ప్రక్క అరవైఏళ్ల వయస్సు జబ్బుభర్త ఉన్నాడు. చలాకీగా చొరవగా మాట్లాడుతున్నా ఆమె చెప్పడం వల్ల అతనికి బ్రహ్మచెముడనీ, కళ్లూ సరిగా కనిపించవనీ జగదీశ్‌కు తెలిసింది. ఆ పెట్టెలో దగ్గరలో ఉన్న వాళ్లందరూ ఒరియావాళ్లే కావడంవల్ల ఆ పిల్ల జంకూ బొంకూ లేకుండా జగదీశ్‌తో 'డబ్బు మస్తుగా వుందని ఈ ముసలి పీనుగుకి కట్టబెట్టారు నన్ను మా అమ్మా నాన్నా, వెధవడబ్బు కాల్చడానికా, ఒంటికీ మనస్సుకీ తృప్తి లేకపోయాక!" అంటూ లేచి తనసీట్లో దుప్పటి మడత పెట్టి భర్తను పడుకోబెట్టి "కొద్దిగా జరగండి—ఆ కిటికీ దగ్గర కూర్చుంటాను" అంది. ఆశ్చర్యపడ్డ జగదీశ్ కొద్దిగా జరిగి ఆ అమ్మాయి కూర్చోడానికి జాగా ఇచ్చాడు. ఆ తరువాత ఒకటి రెండు నిమషాలకు ఆ అమ్మాయి మీద జాలిపడ్డట్లుగా పైదీపం కొండెక్కింది. (ఆరిపోయింది).

"బతికాం" అంటూ ఆ అమ్మాయి జగదీశ్ మీదకి వాలిపోయి అతని కుడిచేతిని అందుకుని ముద్దు పెట్టుకుని తన గుండెలమీదికి తీసుకుంది.

ఈ సంగతి రమాకాంతానికి చెప్పి అన్నాడు జగదీశ్: "ఆరాత్రి నవపడా చేరుకునేవరకూ నేను చేసిన పని ఇండియన్ పీనల్ కోడ్‌లో అడల్టరీ సెక్షన్ కింద నేరం కావడానికి ఒక వెంట్రుకవాసిలో తప్పిపోయింది. ఆ పెట్టెలో అవకాశమేఉంటే చట్టానికి అందని క్రిమినల్‌ని అయి ఉందును నేనూ! అందుకే అందరం బుట్ట బొమ్మలమే అన్నాను!"

పకపకనవ్వి అన్నాడు రమాకాంతం!

"ఒక బుట్ట బొమ్మకథ" అనో లేకపోతే "కన్‌ఫెషన్స్ ఆఫ్ ఎ జడ్జ్" అనో పెరు పెట్టి ఆత్మకథరాయి-మంచి పాపులర్ అవుతుంది!"

---

వివరణ:- మన తెలుగుదేశంలో తీర్థయాత్రలలో జాత రలలో (ఫెయిర్స్‌లో) డొల్లగా ఉన్నా మనుషుల్లా జంతు వులా బొమ్మలు మామూలు సైజుకి మూడు నాలుగు రెట్లలో తయారు చేసి వాటిలో కళాకారులు దూరి అటూ ఇటూ చాకచక్యంగా తిరుగుతూ సరస సంభాషణలు చేస్తూ వినోద ప్రదర్శనతో జనాన్ని ఆనంద పరస్తూంటారు. ముఖ్యంగా గుర్రపుస్వారీ చేసే స్త్రీ, పురుషుల బొమ్మలూ, పురాణ కథల్లో రావణుడు, సీతా రాములూ, వినాయకుడూ బొమ్మలూ ప్రసిద్ధి. లోపలి మనిషి పూతిక పుల్లలా ఉన్నా భీముడిలా కనిపించవచ్చు. పగలు చూస్తే రాత్రికలలోకి వచ్చి భయపెట్టే ఆడదీ రతీదేవిలా కులకవచ్చు బుట్ట బొమ్మలో దూరి! అసలు స్వరూపాన్ని స్వభావాన్నీ కప్పిపెట్టుకుని పైకి మరో రకంగా కనిపించే మనుషులకు ఈ బుట్ట బొమ్మలు అన్న మాట సరిపోతుంది.

—రచయిత.

## స్వపరిచయం

జననం 1921 - శ్రీకృష్ణాష్టమి - రాజమండ్రి; విద్యాభ్యాసం: నెల్లూరు, గుంటూరు, తెనాలి, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, కటక్. బి.ఏ., యల్.యల్.బి.,

జయపురం మహారాజా శ్రీ విక్రమదేవ వర్మగారి ఆఫీసులో నాలుగేళ్లు, ఒరిస్సా ప్రభుత్వంలో 36 ఏళ్లు సేవచేసి 1979లో అడిషనల్ కలెక్టర్ & అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా పదవీ విరమణ.

1936లో మొదటి కథ ప్రచురితం. నవల, కథానిక, నాటిక, నాటకం, వ్యాసం, పద్య కవిత, వచన కవిత మొదలైన వివిధ ప్రక్రియలలో రచనావ్యాసంగం. వివిధ పత్రికల్లోనూ, పుస్తకరూపంలోనూ - 1939 నుండి 1952 వరకు జయపురం సంస్థానం ఆస్థానకవి. ఇప్పటికి అయిదు రేడియో నాటకాలు ప్రసారితం. ఒక రేడియో నాటకానికీ, నాలుగు నాటి కలకూ,



మూడు నవలలకూ, నాలుగు కథా నికలకూ, ఒక మినీకథకూ బహుమతులు లభించాయి. పద్యకవిత 'పరిణతి', 'భారతీయ కవిత - 1953' (సాహిత్య అకాడెమీ, న్యూఢిల్లీ) లో సంకలితం. 1961లో "బంగారు సంకెళ్లు" నాటకానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పురస్కారం.

---

వచ్చేనెల కథ : "ఏన్ ఇండియన్ స్టోరీ" రచన : పులిపాక శ్రీరామచంద్రమూర్తి

## ELECTIONS TO THE BOARD OF TRUSTEES OF THE TELUGU FINE ARTS SOCIETY FOR 1986 & 1987.

The following are the members of the nominating committee as adopted by the Board of Trustees.

Mr. Venkiah Dama, 140-14, Laburnum Ave. Flushing, NY 11355. (718) 762-7173.

Dr. Murty Bhavaraju, 1061 Vail Road Parsippany, NJ 07054. (201) 334-4586

Mr. R.R. Sattiraju, 31 Deerfield Road, E. Brunswick, NJ 08816, (201) 238-3142

NOMINATIONS FROM MEMBERS OF GOOD STANDING OF TFAS, DULY PROPOSED AND SECONDED BY TFAS MEMBERS OF GOOD STANDING ARE INVITED FOR NINE (9) BOARD OF TRUSTEES OF TFAS FOR THE YEARS 1986 & 1987 SO AS TO REACH THE NOMINATING COMMITTEE BY NOVEMBER 15, 1985

ANY PERSON WHO IS A GENERAL MEMBER OF THE CORPORATION FOR NOT LESS THAN A YEAR ON THE 22ND DAY OF OCTOBER, 1985 SHALL QUALIFY TO THE OFFICE OF BOARD OF TRUSTEES.

NOMINATION COMMITTEE, AFTER SCRUTINY SHALL SEND THE BALLOTS TO GENERAL MEMBERS BY NOVEMBER 30, 1985. BALLOTS SHALL BE RETURNED BY DECEMBER 15, 1985 AND THE RESULTS WILL BE ANNOUNCED ON OR BEFORE DECEMBER 31, 1985.

IF THERE ARE NO ELECTIONS RESULTS WILL BE ANNOUNCED ON NOVEMBER 16, 1985 at THE DEEPAVALI FUNCTION THIS YEAR.

THE BOARD OF TRUSTEES WILL ELECT AMONG THEMSELVES CANDIDATES TO SERVE AS PRESIDENT, VICE-PRESIDENT, SECRETARY, TREASURER AND CHAIRPERSONS TO LITERARY, CULTURAL, EDUCATIONAL, PHILANTHROPHIC, SOCIAL COMMITTEES.

THE BOARD OF TRUSTEES WILL BE INSTALLED INTO OFFICE BY THE SATURDAY CLOSEST TO JANUARY 14, 1986.

FOR FURTHER INFORMATION PLEASE CONTACT THE NOMINATING COMMITTEE OR THE BOARD OF TRUSTEES, 1983-1985.

YOUR PARTICIPATION AND COOPERATION ARE GREATLY APPRECIATED.

తె.క.స. వార్తలు

## వివాహ వేదిక — MATRIMONIAL

Correspondence invited from Educated/Qualified/Professional/Employed Bachelor, below 33, for a B.Sc. Brahmin girl, Fair, 28 Years, Accomplished in Household Arts, Greencard Holder, Now in California; Veginadu subsect preferred - Athreya Gothra - Father Ph.D. Scientist WRITE FULL DETAILS TO DVM. RAO - TATA, 5324 NE 178th Street, LAKE FOREST PARK, SEATTLE, WA 98155. Phone: (206) 483-3103 ( Weekends) (206) 365-1950 ( Weekdays.)


WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

**353-5000**

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**

OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

S P E C I A L   S A L E   I T E M S   E V E R Y   W E E K

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI



# వినాయకుని విశ్వరూపం

"విగతో నాయకః ప్రభురస్య స్వతంత్రాత్ వినాయకః– 'వినాయకుడు' అనగా 'నాయకుడు' లేనివాడు సర్వ స్వతంత్రుడని అర్థం. "వినయతి శిక్షయతి దుష్టాన్ విఘ్నాంశ్చేతి విఘ్నరాజః"—దుష్టులను శిక్షించి విఘ్నములను అణచువాడు 'విఘ్నేశ్వరుడు'అని అర్థం. 'గ' అనగా బుద్ధి. 'ణ' అనగా విద్య లేక వివేకము. 'గణపతి' అనగా విద్యా వివేకములకు అధిపతి అని అర్థం.

వినాయకుడు మొదట ఓ ద్రావిడ దైవమని ఒక వాదమున్నది. మూషిక వాహనుడయిన గణపతి రాత్రిని పారద్రోలుచున్న సూర్యుడనే వాదన కూడా ఉన్నది. మూషికం రాత్రికి చిహ్నమనీ. దాన్నణచిన గణపతి వెలుగురేడు సూర్యుడని భావన. ఎలుక వాహనమున్నందున ఈ తొండపు సామి "జంతువుల ఆరాధన" నుంచి ఆవిర్భవించినాడనే మరొక వాదము.

### వికృతాకృతి అంతరార్థం

వినాయకుని ఆకృతి వికృతంగా తోచిన స్వరూప రహస్యాలను పరిశీలిస్తే అందులోని అంతరార్థం సుబోధకం కాగలదు. గజము బలానికీ బుద్ధికీ చిహ్నం. గజ శిరస్సు బుద్ధి కుశలతకు సంకేతం.సృష్టిలో చిన్న ప్రాణి ఎలుక. పెద్ద ప్రాణి ఏనుగు. ఋషిపుంగవులు శ్లాఘించిన విశ్వరూపం సర్వ వ్యాపకమైన దనటానికి గజ ముఖం. మూషిక వాహనం సంకల్పించబడింది. "శుక్లాంబర ధరం విష్ణుం"– శ్లోకములో 'విష్ణుం' అనేదానికి 'సర్వవ్యాపకమునేగదా' అర్థము.

వినాయకుని హస్తములోని పాశం మోహాన్ని హతమార్చేది. మరొక చేతిలోని అంకుశం విశ్వనియంతృత్వసంకేతం. వరహస్తం జనవాంఛా ఫలప్రదం. అభయహస్తం భయోపశమన చిహ్నం. వక్రతుండం విలక్షణ శక్తికి సంకేతం. నాగము కాలద్యోతకమైన మృత్యువునకు సంకేతం. అంతేగాక సర్పజాదెం అనవరత బ్రహ్మచర్యానికి సాక్ష్యం. "శూర్పకర్ణం-సమాశ్రిత్య త్యక్త్వా మల వికారకమ్" అనే శ్రుతి ప్రకారం శూర్పకర్ణుడైన గణపతిని వేడితే పాపాలు పటాపంచలై పోతాయని అర్థం. ఇక లంబోదరార్థ అ–బ–రా! ఈ విశాల విశ్వమూ బ్రహ్మ స్వరూపమైన గణపతి ఉదరంలో ఉద్భవించి నశించుచున్నది. అనగా సృష్టి స్థితిలయాలను చెందుతూఉన్నదనేలంబోదరార్థం.గణపతిగాథనుంచి మనం నేర్చుకోవలసిన నీతి మరొకటుంది. నిర్మల మనస్సు కలవాని బుద్ధి వికసిస్తుంది. బుద్ధి వికాసంతో సిద్ధి. బుద్ధి సిద్ధులు గలవారికి క్షేమం. లాభం కలుగక మానవు. ఈ బుద్ధి. సిద్ధి క్షేమలాభాలు సాధించినవాడు. అవన్నీ మనకు ప్రాప్తింపచేస్తాడు కనుకనే బుద్ధి. సిద్ధి శబ్దాలు గణపతి భార్యలనీ. క్షేమ లాభాలు పుత్రులనీ గూఢార్థ భావన.

విష్ణువు స్వయంగా "వినాయకుడు"గా జననంపొందినట్లు "బ్రహ్మవైవర్తము"లో ఒక గాథ కలదు. పార్వతీదేవి పుత్రార్థియై పుణ్యకవ్రతమొనరించగా శ్రీకృష్ణుడే స్వయంగా పార్వతీ తనయునిగా జననమొందెనట. కుమారుని జన్మదిన వేడుక సందర్భంగా విచ్చేసిన సకల దేవతాగణము వినాయకుని దీవించగా. శనీశ్వరుడు తన భార్యవల్ల తనకు కలిగిన శాప ఫలంగా తాను చూచినవారి తల బ్రద్దలగునని శంకించగా. పార్వతి అతని మనోవేదనను గుర్తించి విధివశం ప్రకారం జరిగేది జరుగక మానదు. అని. శనిని తన కుమారుని చూచుటకు అనుమతించగా శనైశ్వరుని దృష్టి సోకిన ఫలితంగా వినాయకుని తల బ్రద్దలుకాగా ఆ తల స్థానములో గజశిరస్సు అతికించబడినదని చెప్పబడినది.

ఆ వినాయకుని జన్మదిన సంకేతమే వినాయక చవితి.ఆబాలగోపాలం హృదయ మందిరాలలో ఆ గణపతికొలువుదీరియుండే ఈ వినాయకచవితి శుభదినాన సిద్ధివినాయకుని శ్రద్ధతో వాంఛితార్థసిద్ధికి. విఘ్న నివారణకు ప్రార్థిస్తారు.

"ఏకదంతం మహాకాయం తప్త
కాంచన సన్నిభం
లంబోదరం విశాలాక్షం
వందేహం గణనాయకం"

—జి. సుధ

# తీపి ఉండ్రాళ్ళు

కావలసిన వస్తువులు : బియ్యం – 250 గ్రాములు; బెల్లం – 100 గ్రాములు; కొబ్బరి కోరు – 1 కప్పు; ఏలకులు – 2.

బెల్లాన్ని పొడి చేసి బియ్యంతో కలిపి పిండి విసురుకోవాలి. రెండు కప్పుల నీటిను మరగనిచ్చి అందులో పిండిని వేసి కొబ్బరి కోరును ఏలకుల పొడిని చేర్చి కలియబెట్టాలి. ఆరిన తర్వాత చిన్న చిన్న వుండలుగా చేసుకుని ఆవిరిలో వుడకబెట్టి తీయాలి.

# అటుకుల ఉండ్రాళ్ళు

కావలసిన వస్తువులు : అటుకులు- 2 కప్పులు. కందిపప్పు—2 టీ స్పూన్లు. శనగపప్పు—2 టీ స్పూన్లు. మినపప్పు– 2 టీ స్పూన్లు. ఎండు మిరపకాయలు—2 ఇంగువ. ఉప్పు. కరివేపాకు– తగినంత.

ముందుగా అటుకులను శుభ్రపరచి పది నిముషాలు నీటిలో నానబెట్టాలి. పప్పు దినుసులను కొంతసేపు నాననిచ్చి నీటిని వంచేసి ఉప్పు. ఎండు మిరపకాయలు. ఇంగువ చేర్చి గట్టిగా రుబ్బుకొని ఆవిరిలో ఉడకబెట్టాలి. ఒక గిన్నెలో నానిన అటుకులను వేసి. ఉడికిన పప్పు మిశ్రమాన్ని చేర్చి. కరివేపాకు చేర్చి బాగా కలిపి చిన్న చిన్న వుండలుగా చేసి ఆవిరిలో ఉడకబెట్టి తీయాలి.

—ఎస్. ప్రేమకుమారి. హైద్రాబాద్


## VUTHOORI KASHINATH, M.S.

*INSURANCE AND FINANCIAL SERVICES FOR INDIVIDUALS AND PROFESSIONALS*

CURRENTLY SERVING PROFESSIONAL AND BUSINESS PEOPLE FROM INDIA.

EXPERT ADVICE ON
*LIFE INSURANCE, DISABILITY INCOME, RETIREMENT INCOME,ESTATE PLANNING PROFESSIONAL CORPORATIONS AND ALL YOUR OTHER NEEDS.*

CALL (201)836-4932, (212)867-4743
P.O BOX 164, TEANECK, N.J. 07866.

UNCUT FULL LENGTH ORIGINAL TELUGU MOVIES
VHS VIDEO CASSETTES

*"KONTE KODALU" "SWAPNA" "DISCO KING"*
*"KORIKALE GURRAALAYITHE"*
*"CHANDI PRIYA" "SRIMATHI KAVALI"*

For Special Rate on all Six Movies,
**Contact Kashinath**

# అవధాన విద్య : శ్రీ అందవోలు రామమోహన్, భిలాయ్, మ.ప్ర, ఇండియా.

'అబ్బబ్బ! ఈ ఉద్యోగం చెయ్యడం కంటే అష్టావధానం చెయ్యడం తేలిక!" అన్న నానుడిని బట్టి అష్టావధానం ఎంత కష్టసాధ్యమో తెలుస్తుంది. 'అవధానం' అంటే ఏకాగ్రత. ఏకాగ్రతను భంగపరచే హేతువు లెన్ని ఉన్నా, తపస్సు చేసి మెప్పించగలిగే వాడు "తపస్వి" అన్నట్లు, "అవధానం" చేసి సాధించిన వాడు "అవధాని" అనబడేవాడు. వేద మంత్రోచ్ఛరణాలో స్వర, వర్ణాలకు ప్రాశస్త్యం ఉండి వేదపండితులకు 'అవధాని' బిరుదు సార్థకము ఐనది. క్రమంగా ఈ అవధానం ఒక విశిష్టమైన కళగా రూపొంది, సాహిత్యం, కవిత్వం, చమత్కృతి సమయస్ఫూర్తులతో కూడి బహుళ జనాదరణ పొందింది. "అష్టావధానం"లో ఎనిమిది మంది పృచ్ఛకుల ప్రశ్నలకు వారు నిర్దేశించిన పరిధులలో పద్యరూపంలో సమాధానం చెప్పగలగాలి. శతావధానంలో వందమంది, సహస్రావధానంలో వెయ్యిమంది పృచ్ఛకులు అడగకూడని ప్రశ్నే ఉండదు. కడపటి రెండింటిలో కంటే అష్టావధానంలో వైవిధ్యం కలిగి యుండినందువల్ల శ్రీ తిరుపతి వేంకటకవులు "అష్టావధాన కష్టావలంబము" అని సెలవిచ్చారు!

అష్టావధానంలో "1. వ్యస్తాక్షరి, 2. నిషిద్ధాక్షరి, 3. దత్తపది, 4. సమస్యాపూరణం, 5. వర్ణన, 6. ఆశుకవిత్వం, 7. అప్రస్తుత ప్రసంగం, 8. ఘంటాగణనము, అన్నవి అంశాలు. వీటిలో కొన్నిటిని తొలగించి వాటి స్థానాలలో, పురాణపఠనం, చదరంగం, శాస్త్ర చర్చ, గణిత కౌశల పరీక్ష, చేర్చుకోవచ్చును. నిండు సభలో ఇష్టదైవ ప్రార్థనానంతరం పృచ్ఛకులు వేసిన ఎనిమిది అంశాలపై ప్రశ్నలకు, అవధాని పద్యరూపంగా, ఒక్కొక్కరికి ఒకపాదం చొప్పున ఎనిమిది మందికి. మొదటి పాదం పూర్తయిన తరువాత మొదటి పృచ్ఛకుడికి రెండవ పాదం పూరించి, ఇలావరుసగా అందరి పృచ్ఛకులకు సమాధానం చెప్పాలి. దీనికి ధారణాశక్తి ఎంతో అవసరం. వీటిపైన ఇంకా పృచ్ఛకుడు కొని నియమములను విధిస్తాడు అవి ఏమంటే:

**1. వ్యస్తాక్షరి**: పృచ్ఛకుడు ఒక పద్యంలోని అక్షరాలన్నీ విడిగా కాగితములమీద వ్రాసి వాటికొక క్రమసంఖ్యను వేస్తాడు. 1వ అక్షరం "వ" రెండవ అక్షరం "ర"... ఇలాగ్రాసాక ఆముక్కలన్నింటినీ కలిపి సమయం వచ్చినప్పుడు అవధానికి ఒక్కొక్క ముక్కనే అందిస్తాడు. ఆ అక్షరమును, ఆసంఖ్యను ప్రేక్షకులకు వినిపించి, ముక్కలన్నీ పూర్తయిన వెనుక ఆపద్యపూరణం గావించాలన్న మాట. ఇదీ ఎంత కష్టసాధ్యమో ఊహించండి.

**2. నిషిద్ధాక్షరి**: పృచ్ఛకుడు ఏదైనా విషయాన్ని తన కిష్టమైన వృత్తంలో చెప్పమంటాడు. అవధాని ప్రారంభించిన తరువాత ఒక అక్షరం వెనుక ఇంకో అక్షరం వస్తుందని తెలుసుకుని దాన్ని నిషేధిస్తాడు. ఉదాహరణకు "ల" తరువాత "క్ష్మి" వస్తుందని ఊహించి "క్ష్మి" నిషేధం అంటాడు. అప్పుడవధాని "క్షి" అనే అక్షరం వేస్తే చాలు. ఇలాగుంటుందన్నమాట చదరంగంలో పావులలాగ.

**3. దత్తపది**: "బువ్వ, గవ్వ, రవ్వ, పువ్వ వంటి సమాన ధ్వని కలిగిన అక్షరాలలో సామాన్యుని జీవితం వర్ణించమంటాడు పృచ్ఛకుడు. ఉదాహరణకు ఒక పూరణ చూడండి. 1970 బెంగుళూరులో శ్రీ సుబ్బన్న శతావధాని గారు 'నిక్కు, గ్రక్కు, రుక్కు, చిక్కు' లతో గంగావతరణం గురించి వర్ణించారు.

"నిక్కి వలగ్న భంగి కుచ నిర్భర కంపము నూపుర ధ్వనుల్
గ్రక్కున మీర త్రుళ్ళిపడి గంగ కపర్ది కపర్ద వీధి ప్రే
రుక్కు మతిన్ పతింగనుచు రోషిత నేత్రుడు పట్టి
చిక్కు వడెన్ జటావిపిన నిష్కుట దుర్గమ వల్లి భగ్నమై."

**4. సమస్యాపూరణం**: ఈ సమస్యాపూరణం అన్ని రకాలుగా ఉండవచ్చు. ఒక్కొక్క సమయంలో అశ్లీలంగా కూడా ఉండవచ్చు. అవధాని గారు చాకచక్యంతో అశ్లీలాన్ని శ్లీలంగా చేసి సమస్య పూరించగలగాలి. ఉదాహరణకు "కప్పను జూసి పాము గడగడ వణికెన్" అన్న సమస్యకు తీర్పు చెప్పులలో బుర్రమీసాలలో కర్ర తాలించుకుంటూ కదలిపోయే "వెం" కప్పను చూచి పాము గడగడ వడకెన్ అని చమత్కరించాడో అవధాని. అలాగే "ఎలుకలు తమ కలుగులోని కేనుగు నీడ్చెన్" అన్న సమస్యకు ఇద్దరు మిత్రులు అర్ధరాత్రి దాకా చదరంగం ఆడుతూ కూర్చున్న వాళ్ళు కూర్చున్నట్లుగానే నిద్రపోతే ఎలుకలు స్వైరవిహారం చేస్తూ పావులలోని "ఏనుగు"ను తమ కలుగులోనికీడ్చెను అని పూర్తి చేశారో కల్పనా చతురుడు. అలాగే "కుండెడు పాలుపోసి యొడె కోమలి కప్పెడు కాఫి భర్తకున్" అన్నదానికి శ్రీ దివాకర్ల వెంకటావధాని గారు "పండుగనాడు క్రొత్త వలువల్ గృహమందలి ఎల్లవారికిన్ తెండని భర్తపంప అవి తెచ్చుటకై పలు కొట్లు కేగి కన్ బ్రెండ తిరిన్ శ్రమంబడుచు ఇంటికి చేరిన ఎట్టకేలకున్ కుండెడు పాలుపోసి యిడె కోమలి కప్పెడు కాఫి భర్తకున్". ఇంకో తరుణంలో అశ్లీలార్థం స్ఫురించే "అంగము చేతబట్టుకొని ఆడిరుగాదిని పండితోత్తముల్." అనగా అవధాని గారు ఉగాది శోభను తగుమాత్రంగా వర్ణించి చివరకు అటువంటి పండుగనాడు "పంచాంగము చేత బట్టుకొని ఆడిరుగాదిని పండితోత్తముల్" అని పూరించారు. ఎంత కఠినసమస్యలనైనా అవలీలగా పూరించడంలో తిరుపతి వేంకటకవులు వారికి వారే సాటి. ఒకసారి "సంధ్యా వందన మాచరింపవలదా చౌశీతి బంధంబులన్" అన్న శృంగార, శ్రోత్రియ క్రియలను సూచించు సమస్యను ఈ విధంగా పూరించారు.

"వింధ్యాద్రి ప్రభ నొప్పు బల్ కుచములన్ వేపట్టి పెంపొందు కామాంధ్యం బార్పగ లేక పెఱివలె నేలా యీ మంచి రాతిరిన్ వంధ్యం చేసెదు కాముకేళి యనగా (చాందిత్యమా లేకనే సంధ్యావందనమా? చరింపవలదా చౌశీతి బంధంబులన్." అని విద్వజ్జనారంజకముగా పూరించిరి.

**5. వర్ణన, ఆశువు**: వర్ణనలో భావ గాంభీర్యము, భాషా పరిజ్ఞానము, ప్రబంధ కవితా రీతుల పరిచయము ఉంటే, ఆశువులో కవితాధార పై చేయిగా ఉంటుంది. కొంచెం హాస్యం పాలు కూడా ఎక్కువే. సుబ్బన్న శతావధానిని పృచ్ఛకుడు, దుర్యోధనుడి మరణం వలన కలిగిన గాంధారి దుఃఖము, ద్రౌపది సంతోషము ఒకే వృత్తంలో వర్ణించ

## అవధానవిద్య ( వ పేజీ తరువాయి)

మీ కోరగా,

"కనియున్ తత్త్వము, జన్మ మృత్యు విధముల్ గాంధారరాట్పుత్రి నం
దను పీనుంగును జూచి యేడ్చె ముఖమున్ తాడించుకొంచున్ "సుయో
ధనుడా వీడ"ని కృష్ణ నవ్వె నప్పుడుంతః క్రోధ దుర్దాంత చే
తనమై క్షత్రియ భామినీ గతులు వింతల్గావె తర్కింపగన్."

అని వర్ణించారు. వారినే "బొట్టు గలసతికి, బోడియగు సతికి" గల భేదం అనువుగా చెప్పుమని కోరితే

"బొట్టుగల సతి కష్టముల్ బోవెడున్ని
వానిలో పతిలేక తా వనరుచుండు
బోడియగు సతి కష్టముల్ బోవెడుని
వాని వీని దలచి దా వనరుచుండు." అని చమత్కరించారు.

**7. అప్రస్తుత ప్రసంగము**: ఏకాగ్రతను భంగపరిచే సాధనం. ఉదాహరణకు ఒకసారి "గోడమీంది బొమ్మా - గొలుసుల బొమ్మా - వచ్చిపోయే వారికి వడ్డించు బొమ్మా" అంటే ఏమిటని అడిగాడో పృచ్ఛకుడు, నిషిద్ధాక్షరి పద్యం పోటీ జరుగుతున్న తరుణంలో. ఇలాగే వీరాంజనేయుడి సముద్రఘట్టం మంచి పద్యాలలో ఆశువుగా వర్ణిస్తున్న తరుణంలో "అవధానిగారూ! శివాయ విష్ణురూపాయ, శివరూపాయ విష్ణవే అంటారు కదా! శివుడికీ, విష్ణువుకీ ఈ రూపాయలలో వాటా ఏవిటుంటుంది?" అనగానే శ్రోతలు ఒకటే నవ్వు.

**8. ఘంటా గణనము**: అవధానం మొదలు పెట్టినప్పటి నుండీ ముగిసే దాకా తన ఇచ్ఛ వచ్చినప్పుడు ఒక్కొక్క గంట కొడుతూ వుంటాడొక పృచ్ఛకుడు. అవధానిగారు జ్ఞాపకశక్తితో ఎన్ని గంటలు కొట్టిందీ చెప్పగలగాలి.

అవధానం ఒక సాహిత్యక్రీడ. ఒక్క పాండిత్యమేగాక సర్వతో ముఖ ప్రజ్ఞ కూడా వుండాలి. ఏకాగ్రత, సమయస్ఫూర్తి అవసరం. శతావధానంలో వందమంది పృచ్ఛకులు తమకిష్టమైనటువంటివి అడుగుతారు. అందులో నిషిద్ధాక్షరి, వ్యస్తాక్షరి వుండవు. అయితే వందమందికీ ఒక్కొక్క పాదం చొప్పున చెప్పుకుంటూ పోవాలి. సమయం ఎక్కువపట్టినా అష్టావధానం కంటే తేలిక. నవీన కాలంలో తిరుపతి వేంకటకవులు, వేలూరి శివరామశాస్త్రి, గడియారం వేంకటశేషశాస్త్రి, సుబ్బన్న శతావధాని, కోట వీరాంజనేయశర్మ, దివాకర్ల వేంకటావధాని గారూ ప్రసిద్ధులు. మరొక ముఖ్యవిషయమేమిటంటే, ఈ అవధాన ప్రక్రియ పశ్చిమ దేశాలకు అపరిచితం. భారతదేశంలో కూడా ఒక్క తెలుగు భాషలోనే ఈ విద్య కళారూపకంగా విలసిల్లింది. తెలుగులో వైవిధ్యత వల్లే కాబోలు.

(డా. అందవోలు హనుమంతరావుగారు (మన సంఘ సభ్యులు) యీ వ్యాసాన్నందజేశారు. స్థలాభావం వలన మూలవ్యాసమును కుదించి వ్రాయడమైనది. వచ్చేనెలలో దీని ఇంగ్లీషు తర్జుమా ప్రచురించగలము. ——— కి.ర. ——)







INDIA COMMUNITY CENTER OF THE GARDEN STATE
INDIA DAY
AS THE FESTIVAL OF INDIA CELEBRATION. OCTOBER 12, 1985. AT DENNIS O'BRIEN SCHOOL, ROCKAWAY, NJ 07866 (OPP: ROCKAWAY SQUARE MALL) AT 6:00 P.M.

HIGHLIGHTS: GARBHA, BHARATANATYAM, ODISSI, HINDI SONGS, PLAY, MUSHAIRA, INSTRUMENTS, INDIAN FOOD: OUR MEMBERS ARE PERFORMING. PLEASE COME AND PARTICIPATE.

**ఉత్తరాలు**: "మీ 'తెలుగు జ్యోతి' పత్రికా నిర్వహణమూ, నిర్మాణమూ, దానికి మీరు చాతుర్యముతో పరిశ్రమించే తీరూ ఆ పత్రిక అందచందాలతో తయారయ్యే రీతీ - అన్నిటికీ నా హృదయపూర్వకాభినందనలు. ఆ పత్రికమూ, సాంస్కృతిక సమావేశాలనూ, చక్కని పరస్పర సహకారంతో, గీత, నృత్య, నాటక, చిత్ర కళా సమాహారముగా జయప్రదంగా నిర్వహించడానికి కారణభూతులైన ఆడ, మగా, పెద్దా, పిల్లా సభ్యులందరకూ నా హృదయపూర్వక శుభాభినందనలు."

— భవదీయుడు "బాలాంత్రపు రజనీకాంతరావు.
July 20, 1985

కళయే బ్రదుకు నందు
వెలలేని యనుభవము
పనియే విలువ పెంచు
తులలేని సాధనము

—— రజని.

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

Vivek Bendre
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

DAMA VENKAIAH
Tax, Insurance & Pension Consultant

# LIFE INSURANCE

## Tax Deductable Premiums

Shareholder employees of small corporations and the self employed can pay tax deductable dollars for their personal life insurance by making them part of their pension plans. Many corporate employees enjoy this benefit.

Special limits: The life insurance benefits supplied by the plan must be "incidental" to its primary goal of providing retirement benefits. The whole life coverage is "incidental" only if it meets one of two dollar limits:

Limit 1. The investment in ordinary life insurance must be less than 50% of the aggregate contributions to the retirement account. The 50% limit is based upon the total contributions during the life of the plan and if some one is a long time plan member considerable contributions will already have been made to his/her account.

Limit 2. The plan can buy insurance on an employee's life equal to 100 times the monthly benefit payable at retirement. If an employee is due to receive $3000 a month upon retirement the plan can buy $300,000 of life insurance.

Tax cost to the employee: Unlike other retirement plan investments, insurance on an employee's life generates some taxable income to the employee. The amount subject to tax each year is the "net cost of the insurance at risk." In other words, the employee pays tax on the premium needed to buy each year's pure insurance element. The insurance at risk is simly the face value of the policy minus that year's cash value.

All in all, its a small price to pay for top-dollar coverage that would otherwise cost an employee tens of thousands of nondeductible dollars.

At retirement: The plan can either convert the policy into cash or it can distribute the policy as part of the employee's payout. If the employee takes the policy as part of the payout, he has several options-he can continue paying the premium, cash the policy in, or exchange it for paid-up insurance.

Important point: The plan must offer the insurance option to all covered employees. Coverage cannot be restricted to key employees.

Return on Investment: Let us continue the example of the previous article:

FEMALE 35, INSURANCE 100,000 ANNUAL PREMIUM $1352

| Years | IF ALL PREMIUM PAID | | | | IF ONLY 8 PAYMENTS PAID | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | Total Payments | Insurance | Cash Value | Rate of Return | Total Payment | Insurance | Cash Value | Rate of Return |
| 8 | 10516 | 107500 | 12050 | 7.0 | 10516 | 107500 | 12050 | 7.0 |
| 20 | 27040 | 181300 | 72460 | 9.0 | 10516 | 116600 | 40390 | 8.8 |
| age 65 | 40560 | 350000 | 207500 | 9.2 | 10516 | 181100 | 101200 | 9.1 |

Many of us have a feeling that returns on insurance are low. That myth was of the past. With the newer potfolio of investments the returns are competitive while being conservative. SO far many companies not only lived upto their projections but increased their dividends many times. Northwestern Mutual LIfe Insurance company raised their

HINDU MYTHOLOGY : What is the significance of OM ?

Pt Venkat N Kanumalla.

# "Om"

Ōm, also called "Pranāva", is the most sacred word of all sounds in the Hindu religion. There is no mantra, that is not preceeded by the word Ōm. Ōm, also known as Ōmkara, is a combination of the three letters, A,U, and M. Ōm represents the Bhagawan himself as stated in the Bhagavad Gits (hereinafter refered as B.G.), Ch 7, verse 8 : "Pranava sarva vedeshu". In that Lord Krishna, Bhagawan by Himself, tells in the B.G. that He Himself is Ōm in all the Vedic mantras. That Ōm is Bhagawan , is again mentioned in B.G., Ch 9, v 17 :"Vedyam Pavitram Ōmkaram.......". In the Vibhukti yoga of B.G.Ch 10, v 25, Lord Krishna tells us"Girāmasmyeka maksharam", meaning that He is the Divine Sound vibration "Ōm".

Since Bhagawān Himself, as Krishna expressed that He is represented by "Ōm", we can obtain deliverence from the cycle of death and birth, if we chant"Ōm" at the time of death as mentioned in B.G., Ch 8 v 13 :"Ōm ityekākshram Brahma Vyāvaharana........". The same is mentioned again in B.G.,Ch 8 v 6 :"Antyakālecha mam eva.....", meaning that whoever leaves this body remembering Me, comes to Me only.

Why should we use the word "Ōm" before chanting any mantra or doing some religious activity? The answers are in B.G., Ch 17 v 23 :"Ōm tat sad iti nirdeso......." meaning that the three syllables - Ōm, Tat, and Sat - are used to indicate the Brahman (the Supreme Truth, NOT the four faced creator, Brahma). It is mentioned in the next verse :"Tasmat Ōm ityudahrutya ..." meaning, that since Ōm Tat Sat indicate the Bhagawan, the transendentalists always perform sacrifices, charities, penances, etc beginning with Ōm

Since Bhagawan said :"Yagnanam Japa Yagnosmi ....." in B.G. Ch 10 v 25 (meaning that in all sacrifices, Pujas, etc,"Ōm" to be chanted before His holy name), we use "Ōm" before chanting His holy name anywhere and everywhere, like "Om Narayanaya namah " etc. When we chant the one thousand names of Maha Vishnu, we use "Ōm" each time we chant His name.

It is also said in our Holy scriptures (Yajurveda) that " Ōm iti brahma, Ōm itīdam, sarvam, Ōm iti samami jayanti, Ōm nityagnihotram anujanati, Ōm iti brahmopapnuvan, Brahmai vopapnoti.....", meaning that Ōm is Brahman (Virat Swarupa Purusha, not the four faced Creator), Ōm is all and everything; all the mantras are to be chanted with "Ōm" before any fire sacrifice is made. Ōm is said to achieve Brahman and become Brahman (Sarupya, Samipya and Sayujya Muktis are expressed). Of all mantras, the Gayatri, the Panchakshari, the Ashtakshari, the Dradasakshari, the Shodasakshari ..... are considered to be the most sacred and auspicious mantras and all of these are preceeded by "Ōm" for obvious reasons. Anyone, irrespective of caste, creed, race, religion etc can obtain deliverance and reach the abode of Peace and Tranquility by chanting with faith and devotion the single word "Ōm"

xxx.....xxxx.....xxxxx.......xxxxxx......xxxx....xxx

Any questions on this subject, will be gladly answered by Pundit Kanumalla. Please send the querrries to the Editor, "Telugu Jyothi" at the registered address.
Readers are welcome to suggest other religious subjects that are interesting to them or to the children. Please call Dr Rao at (718) 886 4647 and inform him.

########################################################################

**TAX INFORMATION : CONTINUED FROM PAGE 20.**

dividend scale 26 times in the past 33 years. The above table demonstrates that they are NOT low. If the pure insurance cost is separated the rate works out around 12% compounded annually. Unless some one's portfolio earns all along well over 12% can he/she afford, NOT to have insurance in his/her retirement plan? Only the plan funds are used. No need to have the outside money. While premiums may be paid till 65 the minimum requirement is only 8 years. These may even be scattered----not necessarly the first 8 years.

---

సెప్టెంబరు 14,15 వ తేదీలలో మన సంఘ కార్యక్రమము టీవీ లో వచ్చు, ఇంకో చోటు మనం sponsor చేయుతాము.

తె.క.స.

# సన్నుతి

: డా. వేమూరి వేంకటరామనాథం.
NAIROBI, KENYA.

తిరుపతి యాత్ర

నిను దర్శించిన నేత్రయుగ్మమునకున్ పృథ్వీతల మ్మెల్ల దు
గ్ధ నదీశ్వేతముగా స్ఫురింపవలె నాంధ్యమ్మంట నట్లే. గులా
బిని ముల్లున్నది కాక తేనియల తీపిన్ చిప్పిలంజేయు నూ
తనరేఖారుణ మంజులత్వ మొకటే తట్టన్ వలెన్ నిచ్చలున్.

నిను కీర్తించిన నాల్క సార్థకతతో నింపొందు టెట్లన్న. జీ
వన సర్వమ్మున రాగభారభరితంబౌ శబ్దపారుష్య ని
స్వనముల్ దొర్లగరాదు. కార్మొయిలు వర్షం బిచ్చు నిల్లాలుగన్.
మును చీకట్లను సంజచేడియలుగా నుత్ప్రేక్ష చేయన్ వలెన్.

నిను ధ్యానించినమాత్ర పొందునె ప్రశాంతిన్ చిత్త మీ ధాత్రి నె
ల్ల నదృశ్యమ్మగు నీదు దర్పణము లీలన్ గాంచ లేకున్న. వే
దనలో వేసవి గొంతు లారిన శకుంతశ్రేణి యుందున్. తుపా
నున మట్టమ్మగు పత్రపుష్పచయ మందున్. జాలిపెంపొంద కు
న్న నిసర్గానుభవమ్ముగా నవ మరందామంద భృంగాళిగా.

చెదరిన యెండుటాకులను చేవతొలంగినరేకు తుస్కలన్
కుదురుగ పేర్చి కుప్పగ. నిగుర్చుకుపోయిన తేనెబొట్ల పూ
పెదవుల నాపయిం బఱచి. భృంగము జీరిన నేమియౌను? తు
మ్మెద మధుసౌరభభ్రమ తమిన్ పరతెంచునె యారగించగన్?

తిరుపతియాత్రమాత్ర మొక తీరును జీవనయాత్రయంతయున్
మఱియొక తీరునైన ప్రజ మాంద్య తమస్సున తమ్ముదామె సం
బరమున మోసపుచ్చుకొనువారలు: భక్తికృతుల్ ప్రవర్తన
మ్మరదము రెండు చక్రముల యట్టులు సాగవలెన్ సమప్రభన్.

అభయము

అభయ సుధా ఝరుల్ ప్రిదులునట్టి భవన్మృదుహస్త వారిజ
ప్రభ గనిపించు నెన్నియొ ప్రపంచములందలి భూత సంచయ
ప్రథిత వివర్ణతల్ సరసకోమలతల్ నడయాడు నట్టులున్
శుభముల పంట లాకసముచూరుల నంటిన యట్టులున్ ప్రభూ.

నీ యరచేయి చిమ్ము రమణీయ మయూఖము లందు బింబితం
బై యగుపించు మానవుల యాసలజోతుల కెంపువెల్లువల్.
రేయిపవళ్ళు నీ కృప ఫలించిన సుస్థిర మానసోద్గత
శ్రేయములోని రాగధుని చిన్నెలు సంజల వంపు క్రొన్ననల్.

*Our contributor: Prof. Ramanadham was a professor of commerce in Andhra & Osmania universities. After spending nearly 20 years in the U.N. New York he is now on a special assignment in Kenya. Prof. Ramanadham is an author of many dance dramas & poems.

"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

**RAMESH SAKARIA**
**FUTURES TRAVELS INC.**

IATA ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
**Office (212) 532-2180 • Res. (212) 343-1379 eve.**
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

VRD SYSTEMS
CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

### ధండగ

ఓ యజమాని దగ్గర ఒక సేవకుడు పని చేస్తున్నాడు. ఆ సేవకుడిగారికి పెట్టుబడి దారులంటే ఒళ్ళుమంట. అంచేత వీలయి నప్పుడు లేదా వీలుచేసుకుని మరీ సామ్య సిద్ధాంతాలకు సంబంధించి జరిగే చర్చలు. సమావేశాలు వినటానికి వెళ్తుండేవాడు. అతగాడు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తి స్తుండటంవల్ల ఎలా తిరిగినా యజమాని కూడా ఏమీ అనేవాడు కాదు.

కానీ వున్నట్టుండి సేవకుడుగారు మీటింగుల కెళ్ళటం మానేసిన సంగతి గమనించిన యజమాని ఆ విషయమే అతనడిగాడు. అందుకు అతడిచ్చిన సమాధానం :

"నేను చివరిసారి వెళ్ళిన సమావేశంలో చెప్పారండీ—మన దేశంలో అందరం సమానంగా ఆస్తి పంచుకుంటే ఇంతజేసీ ఒకొక్కరికి ఇరవై రూపాయ లొస్తాయన్నారు. అంతమాత్రానికైతే ఇంతశ్రమా దండగ్గండీ—"

రాజు, గోపి సినిమాకు వెళ్ళారు. శోభనం సీనువద్ద కరెంటుపోయింది.

"ఎందుకాగిపోయింది" అడిగాడు రాజు గోపిని.

"శోభనంకదా లైటు ఆర్పుకొని వుంటారు" చెప్పాడు గోపి.

—ఎ. కిరణ్‌కుమార్, అనాతవరం

### జాయింట్ అకౌంట్

సుబ్బారావు, అతని భార్య సుశీల, విడాకులు పుచ్చుకున్నారు.

సుబ్బారావు: సుశీలా! బ్యాంకులో మనది జాయింట్ అక్కౌంట్ గదా? మరి మన అక్కౌంట్ సెటిల్ అవ్వడం ఎలా?

సుశీల: ఆ. దానిదేముంది? మీ దగ్గర పాస్ బుక్ ఉంచండి.

నా దగ్గర చెక్ బుక్ ఉంచుతాను.

—కొడిమెల శ్రీరామమూర్తి

### మంత్రాలు

"ఏమయ్యా మేస్త్రీ. అందరు కూలీలు రెండు రెండు రాళ్ళు మోస్తుంటే నువ్వు ఒకటే మోస్తున్నావే"అడిగాడు యజమాని కూలీని.

"వాళ్ళందరూ బద్ధకస్తులు సార్. రెండు సార్లు తిరగలేక ఒకసారే మోస్తున్నారు" తెలివిగా సమాధానమిచ్చాడా బద్ధకస్తుడైన కూలి.

"అమ్మా....అమ్మా .... నా కో కథ చెప్పవూ. నిద్రరావట్లేదు" అడిగాడు అయిదేళ్ళ సురేష్ వాళ్ళమ్మని రాత్రి 10 గంటలకు.

"ఇంకా కాసేపాగు మీ నాన్న వస్తారు. తన ఆలస్యానికి ఓ పెద్ద హరికథ వినిపిస్తారు" చెప్పింది తల్లి.

—యమ్. ఎ. పూర్ణచంద్రరావు. శ్రీకాకుళం

### జబ్బు

"డాక్టర్‌గారూ, నా భార్యకు అర్థంలేని జబ్బు పట్టుకుందండి. రాత్రిపూట చిన్న చప్పుడు వినిపించినాగాని దొంగలు వస్తున్నారేమోనని భయపడుతుందండి" అన్నాడు సుబ్బారావ్.

ఓ పాతిక రూపాయలు ఫీజు ఇప్పించుకుని "ఏం ఫర్వాలేదు. దొంగలు వచ్చేటప్పుడు చప్పుడు చేయరని చెప్పండి"అని సలహా ఇచ్చాడు డాక్టర్.

సుబ్బారావు మరుసటి రోజు మళ్ళి వచ్చాడు.

"ఇప్పు డెలాగుంది" అడిగాడు డాక్టర్.

"ఇప్పుడు చీటికీ మాటికీ లేచి కూర్చొని చప్పుడవ్వటం లేదుకదా! దొంగలు వస్తున్నారేమోనని భయపడుతుందండి". గాభరాగా చెప్పాడు సుబ్బారావు.

—యం. మహేష్ సాయికుమార్, వనపర్తి

## శ్రీ పార్వతీపుత్ర!

ఆల్ప కార్యమె యగుకాక అవనిజనుల
విఘ్నములు ముట్టి పీడించు వేనవేలు—
వాయుహతి జేసి మబ్బులు పాయునట్లు
తొలగిపోవును నిను ముందు కొలుతురేని.

2

మెల్ల మెల్లగ సుర్విసిల్లిల్లు తిరిగి
మానవుల కోర్కెలను దీర్ప మానసించి—
యెలుక నెక్కెదుగాక నీకేమి కొదవె
వాయు వేగంబుతోబోవు వాహనములు.

3

పేదభక్తులపై గల్గు ప్రీతిజేసి
కుడుములిష్టంబులని గయికొందుగాక—
కమ్మకమ్మని పంచభక్ష్యంబులొసగు
అర్థవంతులు లేరె దయావిధేయ!

4

బాలురుత్కంఠమై పుస్తకాల పూజ
చేయుచున్నారు నీ ముందు శిరము వంచి—
బొజ్జలో సర్వ విద్యలు పొదివికొన్న
ఒజ్జ! వారల దయజూడు గుజ్జువేల్ప!

5

పత్త్రియులలోన విరులలో పండ్లలోన
మునిగి చిరునవ్వు వెన్నెల చినికి మాదు
కాంక్షలీడేర్పవయ్య! శృంగారగాత్ర!
పార్వతీపుత్ర! యీ తొలి పర్వవేళ.

—తనగవ వరసింహస్వామి

The personnel manager of a store asked a job applicant what he had been doing for the past few years.

"I was in Yale," said the lad.

The manager was duly impressed and put him in the auditor's office. A few days later the manager passed the fellow and asked, "What did you say your name was?"

Yim Yackson," said the lad.

మీ సంవత్సర సభ్యత్వ రుసుము మాకు ఈ జోరతి ని నెలలో అందజేస్తుండి. త్వరపడండి. తె.క.స.


CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY:

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)

Youth Forum

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS.

1. Gorillas are identified by their noseprints.
2. New York is called the "Premier Bridge City' of the world. It has 65 "throughfare" bridges all around, leave alone other non functioning or foot bridges. Venice, Italy, the so called 'City of canals' also has lots of bridges, but New York outnumbers both in number and in traffic volume.
3. George Washington bridge, across Hudsonriver, with 16 lanes of traffic is the world's largest traffic-handling bridge. Golden Gate Bridge in San Francisco, is longer than G.W.Bridge, but traffic is less. Both are suspension type of bridges, and England has the longest suspension type of bridge.
4. Squirrels are found in almost all countries, except in Australia and in Madagascar island. Apparently they did not 'evolve' there. As you know the polar regions, and Greenland (some parts) are so cold that virtually no animals except wolves, bears etc have survived there.
5. Admiral charles H McMorris of US Navy, described by his friends and classmates as "Socrates" for his wisdom, said so. As you know, pretty soon later, Pearl Harbour was attacked 'right and left' by air on that very infamous Dec 7th, 1941 - and USA lost more men and more ships on that day as against any other day in the history of USA wars.
6. Lt Edward (Butch) O'Hare of US Navy, flying good old F4F Wildcat, shot down 6 Japaneese planes in one day near Guadalcanal. It was his bravery against odds that prompted the authorities to name the airport after him. He was shot down accidentally by a US gunner who mistook his flight in darkness as a Japaneese snooper.
7. Nuclear (bomb) age actually started, according to the scientists, on July 16th, 1945 at 5.29.45 am Mountain War Time, with the explosion of a nuclear device in an area called "Jornada del Muerto" (meaning "Valley of death" in Spannish), in the deserts of New Mexico. There was a very brilliant light - accompanied by a thunderous clap - shock wave and mushroom shaped cloud. Until USA detonated such device on Hiroshima on Aug 6th, 1945, US Govt did not inform the Public that they actually tested the nuclear device, about 3 weeks before !
8. The best seller in 1984 amongst nonfiction novels/books, is "Iacocca: An Autobiography" by Lee Iacocca with William Novak. Iacocca, who was 'fired' by Ford, when he was their top executive, after initial setbacks and frustrations, became the top executive for Chrysler - and with good thinking and luck, brought the Chrysler from the brink of bankruptcy to a very profitable business. The book was a very fast seller - sold 1 million copies in 2 months and right now it is in its 27th publication.
9. There are 37 cities in USA which belong to the million plus club. Of course, the tops, is New York, followed by Los Angeles (NY : 17.8 mill; L.A. : 12.4 Mill), Chicago with 8 mill. Houston (15%) and Dallas (14.2%) have shown good growth in 1984.
10. The postal first class stamp used to be 2 cents when the postal service was introduced first in USA in 1885.For a brief period in 1919 it went upto 3 cents, and then got reverted back to 2 cents. But then again it went up to 3 cents, in 1930; 4 cents in 1939; 5 cents in 1962; 6 cents in 1969 - and then it started climbing up fast to present 22 cents. The postal service in USA is semi-independent, used to be on Federal subsidy a lot, but now it does receive money for compensation for special low rates offered to Tax-Exempt organisations and newspapers.
11. World's highest tides occur in the bay of Fundy, in New Brunswick of Canada. Highest recorded tides are 43 feet !. This area is in a national park and this Bay is about 8 miles long with rocky coast topped by high sandstone cliffs and thick forests.
12. The 'Stick Insect' of Borneo is the largest insect in the present world. It is about 13 inches long.
13. "Soviet" in the ordinary Russian language means "Council".

Continued on page no.. 25

Answers to Telugu Jyothi's Questions, continued..

14. The world's smallest twin engined aircraft, the Cri-Cri is designed and and manufactured in France. It goes upto 110 miles per hour; and when not in use, can be neatly folded into a trailer. It weighs about 160 lbs and is about 12 feet long, with a wing span of 16 feet. Several manufacturers in USA have been trying to beat this but are not able to get !
15. We know bears, while hibernating, do not eat for months. So also some birds while hatching their eggs for days, but not for months. Pheasent birds are the only ones that can live for a month without eating !
16. In heavyweight boxing, there are many who retired 'undefeated' - like Jeffries, Tunney, Rocky Marciano; Joe Louis is the only "undefeated" champion who retired and then 'cam back' and was soundly beaten by Ezzard Charles.
17. "Exodus".
18. According to Hindu Mythology, Dharmaraja, the oldest of the Pandavas was confronted by a structureless person, with the so called "Yaksha-prasnas" when he went to fetch some water. This part is found in the 'Aranya Parva' of the great epic "Mahabaharatham". Literally meaning "Questions of Yaksha", these are very interesting and tricky with a lot of meaning, with basis and emphasis of Hindu religion and 'Dharma'.
    Examples : Who is heavier (weightier) than earth ? Ans : Mother
    Who is taller than the sky ? Ans : Father.
    In other words, the importance of parents is emphasized.
19. Idi Amin, the ex-ruler of Kenya. He is the only one in the world who openly 'agreed' to have eaten human flesh !
20. Fewest words begin with 'x'.
    Fewest words have 'z' in them !

ANSWER TO THE PROBLEM OF THE MONTH OF AUGUST, '85: Q. Can You Get 50 coins for one dollar?

A. 40 pennies (1¢), 8 Nickels (5¢), 2 dimes (10¢) OR 1 quarter (25¢), 45 pennies (1¢), 2 dimes (10¢), 2 nickels (5¢).

PROBLEM OF SEPTEMBER, 1985 MONTH ON PAGE 6


# CORAL & JADE NOVELTY

**80-35, 159TH STREET, JAMAICA, N.Y. 11432**

CORAL, JADE, OPAL, AMETHYST, MALACHITE, TURQUOISE, GOLDSTONE, TIGEREYE, GARNET, HEMATITE, CRYSTALS & JAPANESE PEARLS

FASHION JEWELRY SETS IN CUBIC ZIRCONIA

CORAL ROSE & JADE LEAVES

MANY MORE COMBINATIONS

**GOLD BANGLES**

FREE COLORED BROCHURES: Send stamped & self addressed No. 10 envelope (39ct. stamp)

FOR MAIL ORDERS CALL OR WRITE TO:

SHANTA BHAT (718) 591 5154

# అలవాటు




## అది 2083

దాన్ని "స్పేస్ ఏజ్" అనీ, "ఆటమిక్ ఏజ్" అనీ, "ఎలక్ట్రానిక్ ఏజ్" అని యివేవీ కాకుండా ఏదో "గార్వేజ్" అనో "ఫాసేజ్" అనో పిలుస్తున్నారు. 1983 నాటి "బ్లూఫ్లేమ్" రేస్ కారూ, "ఏరో ట్రైన్ 02" సూపర్ ఫాస్ట్ రైలూ, "టి.యు. 14" సూపర్ సానిక్ ఏరోప్లేనూ వంటి వాహనాలను మ్యూజియంలో పెట్టి "పాపం ఆనాటి అనాగరిక మానవుడు" అని పెదవి విరుస్తున్న రోజులు.

పుట్టగానే మనిషి శరీరంలోకి కొన్ని చమత్కారమైన కాంతి కిరణాలు ప్రవేశ పెట్టబడుతున్నాయి. వాటి మూలంగా మనిషి ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు, ఎక్కడికి కావాలనుకుంటే అక్కడికి స్వేచ్ఛగా గాలిలోకి లేచి ప్రయాణం చెయ్యగలుగుతున్నాడు. దానితో అతనికి భూవాతావరణం దాటితే తప్ప భూమిమీద అసలు వాహనాల అవసరమే లేకుండా పోయింది.

భూమండలంలో ఎక్కడా ఏ ఆఫీసులూ కనబడటం లేదు. వ్యవసాయమూ, నివాసమూ మాత్రమే ఇక్కడ జరుగుతున్నాయి. మిగిలిన సర్వప్రపంచ వ్యవహారాలకీ — భూమికి వెయ్యిమైళ్ళ ఎత్తున రోదసిలో ఒక బ్రహ్మాండమైన ఉపగ్రహం వుంది. అది నిలయం.

మానవుడెంతో ఎదిగిపోయాడు. దేశాల మధ్య సరిహద్దులు లేవు. అధికారాల కోసం కొట్టుకోవడం లేదు. వసుధైక కుటుంబంగా సాగిపోతోంది. ప్రతినిత్యం భూమినుంచి కొన్నివేలమంది విధి నిర్వహణకోసం ఉపగ్రహానికి వెళ్ళివస్తున్నారు.

భూమికి సుమారు రెండు మైళ్ళ ఎత్తున ప్రతి ప్రాంతంలోనూ, భూమ్యాకర్షణ శక్తికి అతీతంగా ఒక ప్లాట్ ఫారంవంటిది వుంది. భూమి నుంచి ఉపగ్రహానికి వెళ్ళేవాళ్ళందరూ ఎవళ్ళ సమయానికి వాళ్ళు ఆ ప్లాట్ ఫారంమీదకి చేరుతున్నారు. అక్కడికి రైలో విమానమో అర్థంకాని పెద్ద "క్యూబికిల్" వంటి వాహనం ఒకటి వస్తోంది. అందరూ దానిలోకి ఎక్కుతున్నారు. అది రెండు నిమిషాలలో ఆ అందరినీ ఉపగ్రహానికి చేరుస్తోంది. తిరిగి అదే పద్ధతిలో విధి నిర్వహణానంతరం ప్లాట్ ఫారాల మీదికి చేరుకుంటున్నారు.

అవ్వాళే క్రొత్తగా విధిలోకి చేరాడొక వ్యక్తి. తిరిగి తన ప్రాంతం చేరుకోవడానికి వెళ్ళే క్యూబికిల్ కోసం "వెయిటింగ్ ఛాంబర్"లో నిలబడ్డాడు. రంగు రంగుల క్యూబికిల్ వాహనాలు వస్తున్నాయి. ఏప్రాంతవాళ్ళు ఆ రంగు క్యూబికల్ వచ్చినపుడు సరదాగా కబుర్లు చెప్పుకుంటూ, ఒకళ్ళ తరువాత ఒకళ్ళు, చాలా క్రమశిక్షణలో లోపలికి ఎక్కుతున్నారు.

ఇంతలో ఒక కాషాయ రంగు క్యూబికిల్ వచ్చింది. అక్కడక్కడ చెదురుమదురుగా నిలబడ్డ కొందరు గబగబా పరిగెత్తుకుంటూ వచ్చి క్యూబికిల్ లోపలికి వెళ్ళే మార్గం దగ్గర, లోపలికి వెళ్ళడానికి తోసుకుంటున్నారు. మరికొందరు వాహనానికున్న కిటికీలగుండా చేతి రుమాళ్ళు బ్రీఫ్ కేసులూ వంటివి లోపలికి సీట్లమీదికి విసిరి వచ్చిగుంపులో తోసుకుంటున్నారు! అంతా నానా గలాభాగా వుంది.

క్రొత్తగాచేరిన ఆవ్యక్తి ఆశ్చర్యపోయి ప్రక్కనవున్న మరొక వ్యక్తిని "ఎవరు వాళ్ళు? ఎందుకలా తోసుకుంటున్నారు? ఇంత అభివృద్ధి చెందిన ప్రపంచంలో ఈ క్రమశిక్షణా రాహిత్యం ఏమిటి?" అని అడిగాడు.

అతను సమాధానం చెప్పాడు - "వాళ్ళ గురించి చాలా చెప్పాలి. ఇప్పుడంత టైం లేదు. టూకీగా చెప్తాను. వాళ్ళని ఆంధ్రులంటారు. అలా తోసుకుని ఎక్కితేనేగాని వాళ్ళకి ఎక్కినట్టుండదు. అందులో వంద మంది పట్టే చోటున్నా, బయట ఎక్కేవాళ్ళు యిద్దరే వున్నా ఆ ఇద్దరూ అలాగే తోసుకునే ఎక్కుతారు. ఒక వేళ ఎక్కేవాడు ఒక్కడే వున్నాడనుకో, ఎవడినన్నా పిలిచి, బతిమాలి మరీ తోయించుకుంటాడు. అది తప్పని నువు చెప్పావనుకో, నిన్ను చూసి నవ్వుతారు. అది వాళ్ళకి తెలియక కాదు. వాళ్ళు మహా మేధావులు. ఈ "గార్వేజ్" మహా వైభవానికి వాళ్ళే ప్రధాన కారణం. కాని ఏం చేస్తారు పాపం? కొన్ని వందల యేండ్లుగా వాహనాలలోకి అలా ఎక్కడం వాళ్ళ అలవాటు."

—విశ్వవాధ పావవిశాస్త్రి

# Test Your Fuel IQ*

Do you know all there is to know about getting the most gas mileage your car can give? Test your knowledge of gas-pinching practices by taking this quiz.

1. T F Most cars get their best mileage when traveling at about 55 miles per hour.
2. T F If your car is idling for more than a minute, turn off the engine to conserve gas.
3. T F To save gas when driving at highway speeds, you should drive with your windows open and the air conditioner off.
4. T F When starting a cold engine, let it warm up for 2-4 minutes before driving off.
5. T F The most direct route is always the most economical in terms of gas mileage.
6. T F Your car gets its worst mileage after many hours of highway driving.
7. T F For people who travel to work during rush hour, a van with 10 passengers is more fuel-efficient, in "people miles per gallon," than an intermediate size car with four passengers.
8. T F Underinflated tires can decrease your gas mileage.
9. T F An untuned engine can waste 10% or more of your gasoline.
10. T F Carpooling and sharing expenses with just one other person automatically doubles your car's passenger mileage.

*Source: Virginia Tidewater Transit District

ANSWERS TO TEST YOUR FUEL IQ
1T; 2T; 3F; 4F; 5F; 6F; 7T; 8T 9T 10T

"A DIAMOND IS ACCEPTED IN SOME CIRCLES AS THE BEST ARTIFICIAL SWEETENER."
"ONE OF LIFE'S MOST EMBARASSING MOMENTS IS WHEN YOUR BEEPER GOES OFF IN CHURCH" - -PERSONAL SLANTS.

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name

Address

City, State, Zip

Phone

My travel agent is

**The Festival of India is coming to the USA in 1985-1986**

एअर-इंडिया AIR-INDIA

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

# ఆనందభైరవి వినోదరాత్రము

కూచిపూడి నృత్య విశిష్టతను, వైభవమును మహోన్నతముగా చూపించిన చలనచిత్రరాజము ఆనంద భైరవి. అందులో పాల్గొన్న నటీనటులు, గిరీష్ కార్నాడ్, హీరోయిన్ దర్శకులు జంధ్యాల, నిర్మాత బి.ఎ.వి. కౌండిల్య, గాయనీగాయకులు, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్.పి. శైలజ, ప్రముఖ ఇంద్రజాలికుడు బి.వి. పట్టాభిరామ్ గారల కార్యక్రమము న్యూజెర్సీలో తెలుగు కళాసమితి నిర్వహిస్తున్నది. సెప్టెంబరు 28 నగానీ అక్టోబరు 5నగానీ జరుగబోతున్నది. వివరములు అందిన వెంటనే తెలుపుతాము. మీరు కూడా మన సంఘ కార్యకర్తలను సంప్రదించండి. పై వారితో సహా మొత్తం 22మంది సహాయాధ్యక్షులు, కళాకారులు కూడా విచ్చేస్తున్నారు. ఆ తేదీలను ఖాళీగా పెట్టుకోండి. బాలసుబ్రహ్మణ్యం, శైలజల గానము, జంధ్యాల, గిరీష్ కర్నాడ్‌ల short skit, హీరోయిన్ కూచిపూడి నృత్యప్రదర్శన, శ్రీపట్టాభిరామ్ గారి ఇంద్రజాలప్రదర్శన మొదలగునవి ఉంటవి. ఈ కార్యక్రమమును జయప్రదమొనరించుటలో మీ యందరి సహాయ సహకారములు అవసరం.

SEPTEMBER 21 వారాంతములో ఆనందభైరవి చలనచిత్ర ప్రదర్శనను జరుపుటకు కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. మన కార్యకర్తలను సమయము, స్థలము కొరకు సంప్రదించండి.

— తెలుగు కళా సమితి.

విశాఖపట్టణంలో "విజయ సాహితి" అనే సాహిత్యసంస్థ వ్యవస్థాపకులు, తెలుగు సంస్కృత పండితులు, "విశ్వవీణ", "మధువీచి", "మాతృపూజ" మున్నగు 35 రచనలు చేసిన శ్రీ మల్లాది రామచంద్రశాస్త్రి గారి పరిచయం, కవితా గోష్ఠి, SUNDAY. SEPTEMBER 8, 1985 at 2 P.M.: MOUNTAINLAKES PUBLIC LIBRARY, ELM ROAD, MOUNTAINLAKES, NEW JERSEY.

DIRNS: FROM 202 & 46 INTERSECTION, 202 NORTH TO INTERVALE RD. - TURN LEFT - PROCEED TO MID-VALE ROAD - RIGHT ON MORRIS AVE. - RIGHT ON ELM.

FOR INFO: (201) 267-1764, (201) 267-7424, (201) 989-0466

అందరూ రండి. ఆనందించండి.

తెలుగు జ్యోతుల లో మీ గృహం వెలిగించండి. తెలుగు ప్రభలను నలిశలా వెదజల్లండి.



— చిత్రం: శ్రీమతి భారతీ భావరాజు

తెలుగు కళాసమితి నవంబరు 16, 1985 తేదీన దీపావళి సాంస్కృతిక కార్యక్రమమును నిర్వహిస్తున్నది. (స్థలము: కనాకమాక్ మిడిల్ స్కూలు, పిస్కాటువే, న్యూ.జె. 08854. మార్పు వుంటే వచ్చే సంచికలో) సాంస్కృతిక కార్యక్రమములో పాల్గొనదలచినవారు september 30, 1985 తేదీ కల్లా శ్రీమతి విజయ చలికొండ, 3 DARBY RD. SOMERSET, NJ 08873: (201) 873-2420 గారిని సంప్రదించండి. 15 నిముషముల బృంద కార్యక్రమములకు ప్రాధాన్యత నివ్వబడును.

ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును విజయవంతము చేయండి.

DEEPAVALI WILL BE CELEBRATED ON NOVEMBER 16, 1985 AT THE CONACKAMACK MIDDLE SCHOOL, PISCATAWAY, NJ

(ANY CHANGE IN VENUE WILL BE NOTIFIED IN THE OCTOBER TELUGU JYOTHI)

THOSE WILLING TO PARTICIPATE IN THE CULTURAL PROGRAM SHOULD NOTIFY MRS. VIJAYA CHALIKONDA, CULTURAL COMMITTEE CHAIRPERSON, 3 DARBY RD. SOMERSET, NJ 08873, (201)873-2420 BY SEPTEMBER 30, 1985. PREFERENCE WILL BE GIVEN TO GROUP ITEMS OF 15 MINUTE DURATION.

PLEASE PARTICIPATE IN LARGE NUMBERS AND MAKE THE FUNCTION A GRAND SUCCESS.